http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

బుధవారం 26 నవంబర్ 2025

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 8 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.
ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828

## మాట ఇస్తే... తప్పే ప్రసక్తే లేదు



- సర్పంచ్ ఎన్నికలు.. బంపరాఫర్ ప్రకటించిన బండి సంజయ్!
- తమ పార్టీ బలపరిచే అభ్యర్థులను ఏకగ్రీవం చేస్తే.. రూ.10 లక్షల ప్రోత్సాహక నిధులిస్తా
- కాంగ్రెస్ ప్రభుత్వం వద్ద నయాపైసా నిధుల్లేవు
- నిధులు తెచ్చేది, ఇచ్చేది కేంద్ర ప్రభుత్వమే
- ఎన్నికలు జరిగేది కూడా కేంద్ర నిధుల కోసమే.



## ఈ నెల 30న అఖిలపక్ష భేటీ

- ఈ కాలంలో 15 సిట్టింగ్‌లు నిర్వహించేందుకు షెడ్యూల్ ఖరారు
- శీతాకాల సమావేశాల కోసం అన్ని ఏర్పాట్లను పూర్తి
- ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే బిల్లులపై, చర్చకు వచ్చే ముఖ్య అంశాలపై, విపక్షాల సహకారం అవసరంపై చర్చించనుంది
- త్వరలో జరగనున్న పార్లమెంట్ సమావేశాలు వాడీవేడీగా సాగే అవకాశం

తెలంగాణలో పంచాయతీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల

## మోగిన నగారా

- మూడు విడతల్లో తెలంగాణ పంచాయతీ ఎన్నికలు వివరాలు వెల్లడించిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని
- నేటి నుంచి అమల్లోకి ఎన్నికల నియమావళి
- డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో పోలింగ్
- అబ్జర్వర్లు, ఎలక్షన్ అబ్జర్వర్లను నియమించాం
- 31 జిల్లాలో మూడు విడతల్లో ఎన్నికలు
- కోటి 66 లక్షలకుపైగా ఓటర్లు



హైదరాబాద్

తెలంగాణలో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ విడుదలైంది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని సాయంత్రం మీడియా సమావేశంలో ఎన్నికల వివరాలను వెల్లడించారు. మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. నోటిఫికేషన్ విడుదలైనందున తక్షణమే ఎన్నికల నియమావళి అమల్లోకి వస్తుందని ఆమె స్పష్టం - మిగతా3లో

## జీహెచ్ఎంసీలో లోకల్‌బాడీలు

జీహెచ్ఎంసీలో 27 మున్సిపాలిటీలు విలీనం.. తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాలు



- విద్యుత్ ఉత్పాదన పెంచేందుకు 3 వేల మెగావాట్ల కోసం టెండర్లకు ఆహ్వానం
- హైదరాబాద్‌లో అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్ సిస్టమ్‌కు ఆమోదం
- విద్యుత్ నెట్‌వర్క్ వైర్లన్నీ అండర్‌గ్రౌండ్‌లోనే ఉండేలా ప్రణాళిక అమలు
- మహా నగరాన్ని 3 విభాగాలు విభజించి అండర్ గ్రౌండ్ పనులు

హైదరాబాద్

తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాలు ఆమోదం తెలిపింది. హైదరాబాద్ శివారులో ఉన్న మున్సిపాలిటీలను, కార్పొరేషన్లను జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని నిర్ణయించింది. అలాగే.. అలాగే విద్యుత్ రంగం ప్రధానంగా ఈ భేటీ జరిగినట్లు మంత్రులు వెల్లడించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాటలాడుతూ.. ఆదిభట్ల, పెద్ద అంబర్‌పేట్, జల్‌పల్లి, శంషాబాద్, తుర్కయంజాల్, మణికొండ, నార్సింగి.. ఇలా అర్బన్ లోకల్‌బాడీలను జీహెచ్ఎంసీలో విలీనానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. తెలంగాణ కోర్ అర్బన్ ఏరియా పరిధిలోని ఈ 27 మున్సిపాలిటీలు ,కార్పోరేషన్ లను జీహెఎంసీ లో - మిగతా3లో

## నన్ను చాలెంజ్ చేస్తే.. బీజేపీ పునాదులే కదిలిస్తా

- బీజేపీ సర్ ప్రక్రియను ఉపయోగించి ఓటర్లను తొలగిస్తోందని
- బీజేపీ రాజకీయంగా తనను ఓడించలేదని గతంలోనే పదిసార్లు చెప్పా
- 'అక్రమ బంగ్లాదేశీయులను" తొలగించడమే లక్ష్యమైతే, బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ ఎందుకు నిర్వహిస్తున్నారు
- పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ





## మేం సంపద కోసం అధికారంలోకి రాలేదు

- ఇన్ని నిధులు ఎక్కడి నుంచి వస్తున్నాయని ప్రజలు అడుగుతున్నారు
- ప్రభుత్వ నిధులను పూర్తిగా ప్రజల కోసమే వినియోగిస్తున్నాం
- ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం కానివ్వడంలేదు
- ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అర్వింద్ కేజ్రీవాల్

రేవంత్ రెడ్డి ఒక్క దెబ్బతో అదానీ, అంబానీలను

## క్రాస్ చేయాలని అనుకుంటున్నాడు

- కేటీఆర్ కీలక వ్యాఖ్యలు
- 9,292 ఎకరాలు ధారాదత్తం చేసేందుకు హిల్ట్ పాలసీ
- 50-60 ఏళ్లుగా హైదరాబాద్‌లో 21 పారిశ్రామికవాడలు ఏర్పడ్డాయి
- ప్రజల భూములు తీసుకుని ప్రభుత్వం పరిశ్రమలకు ఇచ్చింది
- మేం అధికారంలో ఉన్నప్పుడు కూడా పారిశ్రామిక భూముల రెగ్యులరైజేషన్ ప్రతిపాదనలు వచ్చాయి

హైదరాబాద్

రేవంత్ రెడ్డి అవినీతి కోసమే హిల్ట్ పాలసీ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. 9,292 ఎకరాలు ధారాదత్తం చేసేందుకు హిల్ట్ పాలసీ అని అన్నారు. విద్యార్థులు, రాష్ట్ర ప్రజల భవిష్యత్తును తాకట్టు పెడుతూ రేవంత్ సర్కార్ హిల్ట్ పాలసీకి నిర్ణయం తీసుకుందని కేటీఆర్ అన్నారు ఒకప్పుడు పరిశ్రమలు, ప్రజల ఉపాధి కోసం ఇచ్చిన భూములను ప్రైవేటు వ్యక్తులు అపార్ట్‌మెంట్లు కడతామంటే ప్రభుత్వం అనుమతినిస్తోందని తెలిపారు. 50-60 ఏళ్లుగా హైదరాబాద్‌లో 21 పారిశ్రామికవాడలు ఏర్పడ్డాయని పేర్కొన్నారు. ప్రజల భూములు తీసుకుని ప్రభుత్వం పరిశ్రమలకు ఇచ్చిందని చెప్పారు. నగరం విస్తరిస్తున్న కొద్దీ పరిశ్రమలు మధ్యలోకి వచ్చాయని - మిగతా3లో



## కొనసాగుతున్న మావోయిస్టు లొంగుబాట్లు



- తాజాగా 28 మంది సరెండర్
- ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టు ఉద్యమానికి గట్టి ఎదురుదెబ్బ
- లొంగిపోయిన వారిలో 19 మంది మహిళలు
- వీరిపై రూ. 89 లక్షల రివార్డు ఉన్నట్లు వెల్లడి
- 'పున మర్గం' కార్యక్రమం సత్ఫలితాలనిస్తున్నాయన్న అధికారులు
- ఆయుధాలతో సహా పోలీసుల ఎదుట లొంగిపోయిన మావోలు

# నన్ను చాలెంజ్ చేస్తే.. బీజేపీ పునాదులే కదిలిస్తా

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌కు పశ్చిమ బెంగాల్ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. అధికార తృణమూల్ కాంగ్రెస్ ఇతర ప్రతిపక్షాలు సర్‌కు వ్యతిరేకంగా పోరాడుతున్నాయి. బీజేపీ సర్ ప్రక్రియను ఉపయోగించి ఓటర్లను తొలగిస్తోందని తృణమూల్ ఆరోపిస్తోంది. మంగళవారం జరిగిన ఎస్ఐఆర్ వ్యతిరేక ర్యాలీలో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో తనను చాలెంజ్ చేస్తే దేశంలో బీజేపీ పునాదులు కదిలిస్తానని మమత వ్యాఖ్యానించారు. బొంగావ్‌లో జరిగిన ఎస్ఐఆర్ వ్యతిరేక ర్యాలీలో మమతా బెనర్జీ ప్రసంగిస్తూ, రాష్ట్రంలోని మతువా-మెజారిటీ ప్రాంతాలలోని ఓటర్లు పౌరసత్వం (సవరణ) చట్టం ప్రకారం తమను తాము విదేశీయులుగా ప్రకటిస్తే వారిని "వెంటనే జాబితా నుండి తొలగిస్తారు" అని కూడా మమతా బెనర్జీ పేర్కొన్నారు. బీజేపీ రాజకీయంగా తనను ఓడించలేదని గతంలోనే పదిసార్లు చెప్పానని మమత మరోసారి నొక్కి వక్కాణించారు. అంతేకాదు ఎన్నికల కమిషన్ ఇకపై నిష్పాక్షిక సంస్థ కాదు, కానీ బిజెపి కమిషన్‌గా మారిపోయిందంటూ భారత ఎన్నికల సంఘం (ఇసిఐ)పై విమర్శలు గుప్పించారు. 'అక్రమ బంగ్లాదేశీయుల ను" తొలగించడమే లక్ష్యమైతే, బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ ఎందుకు నిర్వహిస్తు న్నారని మమత ప్రశ్నించారు. అంటే పార్టీ "డబుల్ ఇంజిన్ పాలిత రాష్ట్రాల్లో కూడా చొరబాటుదారులు ఉన్నారని అంగీకరిస్తుందా అని ఆమె ఎద్దేవా చేశారు. తానుఒక దేశంగా బంగ్లాదేశ్‌ను ప్రేమిస్తున్నాననీ తమ భాషా ఒకటేనని చెప్పారు. ఏదో ఒకరోజు తనను కూడా బంగ్లాదేశీ అని పిలుస్తారని విమర్శించారు. ఈ రాష్ట్రం నుంచి ఈ జాబితా ప్రకారమే 2024లో ప్రధాని మోదీ ఓట్లు గెల్చుకున్నారు. మరి ఆ ఓట్లు తీసేస్తే కేంద్ర ప్రభుత్వం కూడా తొలగించాలా కదా అన్నారు. అసలు సర్ నిర్వహణకు ఎందుకు ఇంత తొందర పడుతున్నారని సీఎం మమత ప్రశ్నించారు. "నేను ఇక్కడ ఉన్నంత వరకు, వారు మిమ్మల్ని వెళ్లగొట్టడానికి నేను అనుమతించను. ఎవరూ మిమ్మల్ని వెళ్లగొట్టలేరు" అంటూ రాష్ట్ర ప్రజలకు భరోసా ఇచ్చారు. ఇక్కడ బంగ్లాదేశీయులే సమస్య అయితే, మధ్యప్రదేశ్ , యుపీలో%వా×=% ఎందుకు నిర్వహిస్తున్నారు? అని మమతా అటు ఈసీపైనా, ఇటు బీజేపీపైనా నిప్పులు చెరిగారు. కాగా ఇటీవలి బిహార్ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘన విజయం తరువాత బిహార్ గెలిచేశాం. ఇక పశ్చిమ బెంగాల్ వంతు అని బీజేపీ నేత గిరిరాజ్ సింగ్ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. ఈ వ్యాఖ్యలకే కౌంటర్‌గానే మమతీ ప్రతిసవాల్ చేసినట్టుగా భావిస్తున్నారు.



# 5 జోన్లు, 12 మంది లీడర్స్..
# బెంగాల్‌పై బీజేపీ ఫోకస్!

బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో విజయదుందుభి మోగించిన కమలం పార్టీ పశ్చిమ బెంగాల్‌పై ఫోకస్ పెట్టింది. వచ్చే ఏడాది ప్రథమార్థంలో జరగనున్న శాసనసభ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కసరత్తు ప్రారంభించింది. బిహార్ ఎన్నికలు ముగిసిన వెంటనే బెంగాల్ ఎన్నికల ప్రచార కార్యాచరణ చేపట్టింది. ఎన్నికలకు 5 నెలలు ముందుగానే ప్రచార వ్యూహాన్ని సిద్ధం చేసింది. ఇందులో భాగంగా రాష్ట్రాన్ని ఐదు జోన్‌లుగా విభజించి, ఆరు రాష్ట్రాల నుంచి 12 మంది సీనియర్ నాయకులకు ప్రచార బాధ్యతలు అప్పగించింది. పశ్చిమ బెంగాల్‌లోనూ జంగిల్‌రాజ్‌ను అంతం చేస్తామని బిహార్ ఎన్నికల ఫలితాల అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. బిహార్ విజయం బెంగాల్‌లో గెలుపునకు బాట వేసిందని వ్యాఖ్యానించారు. కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ కూడా ఇదేరకమైన వ్యాఖ్యలు చేశారు. తమ తదుపరి లక్ష్యం బెంగాల్‌లో కాషాయ జెండా ఎగురవేయడమేనని ఉద్ఘాటించారు. బెంగాల్‌లో అరాచక పాలనకు చరమగీతం పాడతామని ప్రతిన బూనారు. వీరి మాటలను బట్టి చూస్తేనే అర్థమవుతుంది.. బెంగాల్ ఎన్నికలను బీజేపీ ఎంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందో.



**త్రిముఖ వ్యూహం**

బెంగాల్‌లో ఆల్ ఇండియా తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ) పదిహేనేళ్ల పాలనకు ముగింపు పలికి అధికారాన్ని దక్కించుకోవాలన్న పట్టుదలతో ఉంది బీజేపీ. ఇందుకోసం క్షేత్రస్థాయి కార్యాచరణ సిద్ధం చేసినట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. పశ్చిమ బెంగాల్‌ను 5 అధిక ప్రాధాన్యత గల జోన్‌లుగా విభజించి.. ప్రతి జోన్‌కు ఒక మంత్రిని, ఒక సీనియర్ రాజకీయ నాయకుడిని నియమించారు. వీరంతా ఎన్నికల వరకు బెంగాల్‌లోనే మకాం వేస్తారు. బీజేపీ క్షేత్రస్థాయి నెట్‌వర్క్‌ను బలోపేతం చేయడం, బూత్-స్థాయి యంత్రాంగాన్ని ఏకీకృతం చేయడం, తృణమూల్ కాంగ్రెస్ బలమైన కోటల్లోకి ప్రవేశించడం వంటి లక్ష్యాలతో వీరు పనిచేస్తారు. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు వచ్చే ఏడాది ఏప్రిల్-మే నెలల్లో జరగనున్నాయి.

**రాధా-బంగా జోన్ (పురులియా-బర్ధమాన్)**

పురులియా, బర్ధమాన్‌లో తమ పార్టీ ఉనికిని పెంచుకోవాలని బీజేపీ భావిస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లోగా సంస్థాగతంగా బలపడాలన్న లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. దీంతో ఈ జోన్‌కు ఛత్తీస్‌గఢ్‌కు చెందిన పార్టీ ప్రధాన కార్యదర్శి (ఆర్గనైజేషన్) పవన్ సాయిని పర్యవేక్షుడిగా బీజేపీ అధినాయకత్వం నియమించింది. ఉత్తరాఖండ్ మంత్రి ధన్ సింగ్ రావత్ సహ-పర్యవేక్షుడిగా బాధ్యతలు అప్పగించింది.

**హౌరా-హూగ్లీ-మేదినీపూర్ జోన్**

హౌరా-హూగ్లీ పర్యవేక్షణను ఢిల్లీ సంస్థాగత మంత్రి పవన్ రాణా చూసుకుంటారు. ఆయనకు హరియాణాకు చెందిన సీనియర్ సంజయ్ భాటియా సహకారం అందిస్తారు. మేదినీపూర్ బాధ్యతలు ఉత్తరప్రదేశ్ మంత్రి జేపీఎస్ రాథోడ్‌కు కట్టబెట్టారు. టీఎంసీ- బీజేపీ మధ్య ఘర్షణలతో రాజకీయంగా సున్నితమైన ప్రాంతంగా మేదినీపూర్‌ను పరిగణిస్తున్నారు. బీజేపీ నేత సువేందు అధికారి ప్రభావం ఇక్కడ ఎక్కువగా ఉందన్న ప్రచారం జరుగుతోంది.

**కోల్‌కతా మెట్రోపాలిటన్ -సౌత్ 24 పరగణాలు**

బీజేపీ అత్యంత కఠినమైన ప్రాంతాలలో ఒకటైన ఈ బెల్ట్‌ను హిమాచల్ ప్రదేశ్‌కు చెందిన బీజేపీ కార్యదర్శి ఎం. సిద్ధార్థన్ పర్యవేక్షిస్తారు. మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సి.టి. రవి ఆయనతో కలిసి పని చేస్తారు. ఈ జిల్లాల్లో చాలా కాలంగా తృణమూల్ కాంగ్రెస్ ఆధిపత్యం కొనసాగుతోంది. ఈ సారి ఎన్నికల్లో ఎలాగైనా ఇక్కడ పాగా వేయాలని బీజేపీ ప్రయత్నిస్తోంది.

**నబద్వీప్ -నార్త్ 24 పరగణాలు**


ఆంధ్రప్రదేశ్ బీజేపీ కార్యదర్శి మధుకర్ నూకల ఈ ప్రాంతంలో కాషాయ పార్టీ ప్రచార బాధ్యతలు చూస్తారు. యూపీ మంత్రి సురేష్ రాణా సహ-ఇన్‌చార్జ్‌గా ఉంటారు. సరిహద్దు జిల్లా అయిన నార్త్ 24 పరగణాలను రాజకీయంగా వ్యూహాత్మక ప్రాంతంగా పరిగణిస్తారు. ఇక్కడ సంస్థాగతంగా బలపడాలని బీజేపీ భావిస్తోంది.

**ఉత్తర బెంగాల్ (మాల్దా-సిలిగురి డివిజన్)**

అరుణాచల్ ప్రదేశ్ బీజేపీ కార్యదర్శి అనంత్ నారాయణ్ మిశ్రాకు మాల్దా ప్రాంత పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించారు. కర్ణాటకకు చెందిన అరుణ్ బిన్నాడి.. సిలిగురి ప్రాంతం బాధ్యతలు నిర్వహిస్తారు. బీజేపీ సాంప్రదాయ మద్దతు స్థావరాలలో ఒకటిగా పరిగణించబడే ఉత్తర బెంగాల్ ప్రాంతం అంతటా మాజీ కేంద్ర మంత్రి కైలాష్ చౌదరి చురుకైన పర్యవేక్షక పాత్రను పోషించనున్నారు.

# డీజీసీఏ కీలక నిర్ణయం... పైలట్లు, సిబ్బందికి 'ఫాటిగ్ ట్రైనింగ్' తప్పనిసరి

విమాన భద్రతను మరింత పటిష్టం చేసే దిశగా డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) కీలక ఆదేశాలు జారీ చేసింది. పైలట్లు, క్యాబిన్ సిబ్బందితో పాటు విమాన షెడ్యూళ్లను ప్లాన్ చేసే సిబ్బందికి కూడా ఏటా ఫాటిగ్ మేనేజ్‌మెంట్‌పై (అలసట నిర్వహణ) శిక్షణను తప్పనిసరి చేసింది. ఇటీవల కాలంలో విమాన సిబ్బంది పని గంటలు పెరగడం, వారి అలసట భద్రతపై ప్రభావం చూపుతుందన్న ఆందోళనల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంది. ఈ కొత్త నిబంధనల ప్రకారం, ప్రతీ విమానయాన సంస్థ తమ రెగ్యులర్ గ్రౌండ్ ట్రైనింగ్‌లో భాగంగా ఏటా కనీసం ఒక గంట ప్రత్యేక శిక్షణ ఇవ్వాలి. ఇందులో విమాన ప్రయాణ గంటలు, డ్యూటీ పరిమితులు, తప్పనిసరి విశ్రాంతి నియమాలతో పాటు, నిద్రకు సంబంధించిన శాస్త్రీయ అంశాలు, శరీర గడియారాన్ని (బాడీ క్లాక్) ప్రభావితం చేసే అంశాలు, అలసట పనితీరుపై ఎలా ప్రభావం చూపుతుందనే విషయాలపై అవగాహన కల్పిస్తారు. సిబ్బంది తమ అలసట గురించి ఫిర్యాదు చేసేందుకు పారదర్శకమైన వ్యవస్థను, వాటిని సమీక్షించి దిద్దుబాటు చర్యలు సూచించేందుకు ఒక స్వతంత్ర ఫాటిగ్ రివ్యూ కమిటీని ఏర్పాటు చేయాలని కూడా డీజీసీఏ ఎయిర్‌లైన్స్‌ను ఆదేశించింది. ఎంతమంది సిబ్బందికి శిక్షణ ఇచ్చారు, ఎన్ని అలసట ఫిర్యాదులు వచ్చాయి, వాటిలో ఎన్నింటిని స్వీకరించారు, ఎందుకు తిరస్కరించారు అనే వివరాలతో ప్రతీ మూడు నెలలకు ఒకసారి తమకు నివేదిక పంపాలని స్పష్టం చేసింది. గత జులైలో జరిపిన ఆడిట్‌లో కొన్ని విమానయాన సంస్థలు అలసటకు సంబంధించిన నిబంధనలను సరిగ్గా పాటించడం లేదని డీజీసీఏ గుర్తించింది. పైలట్ సంఘాలు కూడా రాత్రిపూట ల్యాండింగ్‌లు పెంచడం భద్రతకు ముప్పు అని హెచ్చరించాయి.



గతంలో వారపు విశ్రాంతిని 48 గంటలకు పెంచుతూ డీజీసీఏ తీసుకున్న నిర్ణయాన్ని కొన్ని సంస్థలు వ్యతిరేకించినా, ఢిల్లీ హైకోర్టు ఆదేశాలతో అవి అమలయ్యాయి. ఈ నేపథ్యంలో, సిబ్బంది సంక్షేమానికి పెద్దపీట వేస్తూ, అలసట వల్ల తలెత్తే ముప్పును ముందుగానే నివారించే లక్ష్యంతో డీజీసీఏ ఈ కొత్త నిబంధనలను తీసుకొచ్చింది.

## ఈ నెల 30న అఖిలపక్ష భేటీ



ఢిల్లీ: పార్లమెంట్ శీతాకాల సమావేశాల కోసం కేంద్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. డిసెంబర్ 1 నుంచి ప్రారంభమయ్యే ఈ సమావేశాలు మొత్తం 19వ తేదీ వరకు కొనసాగనున్నాయి. ఈ కాలంలో 15 సిట్టింగ్‌లు నిర్వహించేందుకు షెడ్యూల్ ఖరారు చేసింది. ఈ నేపథ్యంలో సమావేశాలు ఎటువంటి అంతరాయం లేకుండా జరగాలని భావించిన కేంద్రం.. నవంబర్ 30న అఖిలపక్ష సమావేశం నిర్వహిం చనుంది. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు నేతృత్వంలో జరిగే ఈ భేటీలో.. ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే బిల్లులపై, చర్చకు వచ్చే ముఖ్య అంశాలపై, విపక్షాల సహకారం అవసరంపై చర్చించనుంది. అయితే త్వరలో జరగనున్న పార్లమెంట్ సమావేశాలు వాడీవేడీగా సాగే అవకాశం ఉందని తెలుస్తోంది. అందుకు 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంపై విపక్షాలు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నాయి. ఈ అంశాన్ని పార్లమెంట్‌లో బలంగా లేవనెత్తి, ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు విపక్షాలు సిద్ధమవుతున్నాయి.

## మేం సంపద కోసం అధికారంలోకి రాలేదు



తాము నిజాయితీగా ప్రభుత్వాన్ని నడుపుతున్నామని ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అర్వింద్ కేజ్రీవాల్ అన్నారు. పంజాబ్ లోని ఆనంద్‌పూర్ సాహిబ్ లో జరిగిన బహిరంగసభలో ఆయన మాట్లాడారు. ఇన్ని నిధులు ఎక్కడి నుంచి వస్తున్నాయని ప్రజలు అడుగుతున్నారని, ప్రభుత్వ నిధులను పూర్తిగా ప్రజల కోసమే వినియోగిస్తున్నామని, ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం కానివ్వడంలేదని చెప్పారు. తాము గురు మహరాజ్ సాహిబ్ మార్గంలో నడుస్తున్నామని, తప్పుచేసి ఉంటే ఆయన తమను శిక్షిస్తారని అన్నారు. తాము అధికారంలోకి వచ్చింది డబ్బు సంపాదించడం కోసం కాదని, మంచి పేరు సంపాదించడం కోసమని కేజ్రీవాల్ అన్నారు. తాము పెద్దపెద్ద బంగ్లాలు నిర్మించుకోవడం కోసం రాలేదని, గురు మహరాజ్ ఆశీర్వాదాల కోసం వచ్చామని తెలిపారు.

## కొనసాగుతున్న మావోయిస్టు లొంగుబాట్లు



ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ రేంజ్‌లో మావోయిస్టు ఉద్యమానికి మరో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ప్రభుత్వం నిర్వహిస్తున్న 'పున మర్గం'(పునరావాసం నుంచి పునరుజ్జీవనం) కార్యక్రమంలో భాగంగా, మంగళవారం నారాయణ్‌పూర్ జిల్లాలో 28 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరిలో 19 మంది మహిళలు ఉండగా, అందరిపైనా కలిపి మొత్తం రూ. 89 లక్షల రివార్డు ఉందని అధికారులు వెల్లడించారు. హింసను వీడి జనజీవన స్రవంతిలో కలిసేందుకు వీరు ఈ నిర్ణయం తీసుకున్నారు. కేంద్రం, ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర ప్రభుత్వం, బస్తర్ పోలీసులు, స్థానిక యంత్రాంగం, భద్రతా దళాలు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నాయి. ఈ ప్రాంతంలో శాంతి స్థాపన, అభివృద్ధి లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. లొంగిపోయిన వారిలో మాద్ డివిజన్ డీవీసీఎం, పీఎల్‌జీఏ కంపెనీ నెం. 06 మిలిటరీ సభ్యుడు, ఏరియా కమిటీ సభ్యుడు, టెక్నికల్ టీమ్ సభ్యుడు, మిలిటరీ ప్లాటూన్ సభ్యులు, సప్లై టీమ్ సభ్యులు వంటి పలు స్థాయిలకు చెందిన వారు ఉన్నారు. లొంగిపోయిన వారిలో ముగ్గురు ఒక ఎస్ఎల్ఆర్, ఒక ఇన్సాస్, ఒక .303 రైఫిల్‌తో సహా ఆయుధాలను భద్రతా దళాలకు అప్పగించారు. ఈ పరిణామంతో 2025లో ఇప్పటివరకు జిల్లాలో మొత్తం 287 మంది మావోయిస్టు క్యాడర్లు లొంగిపోయారని నారాయణ్‌పూర్ ఎస్పీ రాబిన్సన్ గుడియా తెలిపారు. గత 50 రోజుల్లోనే బస్తర్ వ్యాప్తంగా 512 మంది మావోయిస్టు క్యాడర్లు హింసను వీడి జనజీవన స్రవంతిలో చేరారని బస్తర్ రేంజ్ ఐజీ సుందర్‌రాజ్ పత్తిలింగం పేర్కొన్నారు. మావోయిస్టు అగ్ర నాయకులు దేవ్‌జీ, రామ్‌దర్‌లకు కూడా లొంగిపోవడం తప్ప మరో మార్గం లేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ప్రతిష్ఠా మామ్‌గయ్, ఐటీబీపీ, బీఎస్ఎఫ్ కమాండర్లు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## భారతీయ నాగరికతకు
## ఈ జెండా పునర్జీవం: ప్రధాని మోదీ





అయోధ్య: అయోధ్య రామాలయ ధ్వజారోహణ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని మోదీ ఇవాళ దేశ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ధర్మ ధ్వజం కేవలం జెండా మాత్రమే కాదు అని, భారతీయ నాగరికతకు పునర్జీవంగా ఈ పతాకం నిలుస్తుందని అన్నారు. కాషాయ జెండా సూర్యవంశానికి చిహ్నమని, ఓం అక్షరం.. కోవింద వృక్షం .. రామరాజ్యానికి సంకేతంగా నిలుస్తుందన్నారు. సంకల్పానికి, సక్సెస్‌కు ఈ జెండా చిహ్నమన్నారు. వందేళ్ల పోరాటానికి.. రాబోయే వేల శతాబ్ధాలకు ఈ జెండా రాముడి విలువలను చాటుతుందన్నారు. సత్యమే ధర్మం అని ప్రధాని మోదీ అన్నారు. వివక్ష, బాధ ఉండకూడదని, శాంతి.. సంతోషం ఉండాలన్నారు. పేదరికం ఉండకూడదని, ఎవరూ నిస్సహాయంగా ఉండరాదన్నారు. గుడికి రాలేని వారు, గుడిపై ఎగురుతున్న జెండాను చూసినా.. వారికి అంతే పుణ్యం దక్కుతుందని మన గ్రంధాలు చెబుతాయని, చాలా దూరం నుంచి కూడా జెండాను చూసి రామ్‌లల్లా పుట్టిన ప్రదేశం ఇదే అన్న ప్రేరణ పొందవచ్చు అన్నారు. ఈ అద్భుతమైన సందర్భంలో కోట్లాది మంది రామ భక్తులకు హృదయ పూర్వక గ్రీటింగ్స్ చెబుతున్నట్లు ప్రధాని మోదీ వెల్లడించారు. రామాలయ నిర్మాణం కోసం సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. రామాలయ నిర్మాణంలో పాల్గొన్న ప్రతి ఒక్క కార్మికుడు, కళాకారుడు, ప్లానర్, ఆర్కిటెక్ట్, వర్కర్‌కు ప్రధాని మోదీ అభినందనలు తెలిపారు.

# కరీంనగర్‌లో డీసీసీ రచ్చ...



**కరీంనగర్ :** తెలంగాణ కాంగ్రెస్‌లో జిల్లా అధ్యక్షుల ప్రకటన అసంతృప్తికి ఆజ్యం పోస్తోంది. డీసీసీ పీఠం ఆశించి భంగపడ్డ నేతలంతా పార్టీ ముఖ్యనేతల తీరుపై రుసరుసలాడుతున్నారు. పార్టీని నమ్ముకుని పని చేస్తే ఇదా మాకు మీరిచ్చే గౌరవం అంటూ తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని ముఖ్యమైన సామాజిక వర్గాలను పక్కన పెట్టడం చర్చకు దారితీస్తోంది. పొలిటికల్ పార్టీలలో సామాజిక సమీకరణాలు చాలా కీలకం. అలాంటిది ఉత్తర తెలంగాణలో రాజకీయంగా చైతన్యం కలిగిన.. వెలమ సామాజిక వర్గానికి ఈసారి ఒక్క డీసీసీ కూడా దక్కకపోవడంపై చర్చ జరుగుతుంది. మొన్నటి వరకు నాలుగు జిల్లాలకు అంటే..వరంగల్, నిర్మల్, మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల డీసీసీ అధ్యక్షులు వెలమ సామాజిక వర్గానికి చెందిన వారు ఉండే వారు. కానీ ఈసారి ఒక్క డీసీసీ పీఠం కూడా వెలమ వర్గానికి దక్కకపోవడంతో ఆ సామాజిక వర్గం నేతలు అసంతృప్తితో వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో జనగామ, మహబూబాబాద్ డీసీసీల ఎంపికపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం అవుతోంది. జనగామ డీసీసీ పోస్ట్‌ను గత ఎన్నికల్లో జనగామ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గ ఇంఛార్జి ఝాన్సీరెడ్డి ఆశించారు. వీరిద్దరికి కాకుండా కొంతకాలంగా పాలిటిక్స్‌కు దూరంగా ఉంటున్న లకావత్ ధన్వంతికి జనగామ డీసీసీ ప్రెసిడెంట్ పోస్ట్ ఇవ్వడంపై కొందరు నేతలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇక మహబూబాబాద్ డీసీసీ ఆశించిన వెన్నం శ్రీకాంత్ రెడ్డికి కాకుండా మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్ భార్య భూక్య ఉమాకు డీసీసీ అధ్యక్ష పదవి ఇవ్వడంపై వెన్నం వర్గం రగిలిపోతోంది. ఇక ఉమ్మడి కరీంనగర్‌లోని జగిత్యాల డీసీసీ పోస్ట్‌ను బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యే సంజయ్ తన వర్గానికి ఇప్పించుకోవాలనుకున్నారు. తన మద్దతు కూడా జువ్వాడి నర్సింగారావుకి ప్రకటించారు. కానీ మాజీమంత్రి జీవన్ రెడ్డి తన సీనియారిటీ అంతా ఉపయోగించి తన అనుచరుడు నందయ్యకు ఇప్పించుకున్నారు. దీంతో అటు సంజయ్..ఇటు జువ్వాడి ఇద్దరూ హర్ట్ అయినట్లు ప్రచారం జరుగుతోంది. పీసీసీ పెద్దల దగ్గర తన ఆవేదన వెళ్లగక్కారట ఎమ్మెల్యే సంజయ్. ఇక కరీంనగర్ డీసీసీ పదవిని కరీంనగర్ పార్లమెంట్ నుంచి పోటీ చేసిన వెలిచాల రాజేందర్ ఆశించారు. అయితే చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు డీసీసీ పోస్ట్ ఇచ్చారు. ఎమ్మెల్యేలకు డీసీసీలుగా అవకాశం ఇవ్వము అని చెప్పి ఇప్పుడెలా ఇచ్చారని ప్రశ్నిస్తున్నారట వెలిచాల. మేడ్చల్ డీసీసీ పదవిలో మరోసారి తననే కొనసాగించాలని హరివర్ధన్‌రెడ్డి కోరారు. కానీ మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన వజ్రేష్ యాదవ్‌కే డీసీసీ పోస్ట్ ఇవ్వడంపై హరివర్ధన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేస్తున్నారట. ఇక నల్లగొండ డీసీసీ పదవిని గుమ్మల మోహన్ రెడ్డి ఆశించారు. మోహన్ రెడ్డి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ప్రధాన అనుచరులలో ఒకరు. అయితే జిల్లాలో మంత్రి చెప్పిన వారికి కాకుండా..పున్నా కైలాష్ నేతకు ఎలా ఇస్తారని ప్రశ్నిస్తున్నారు. ఆదిలాబాద్ జిల్లా డీసీసీ ఆశించిన కంది శ్రీనివాస్ రెడ్డి కూడా తీవ్ర అసంతృప్తితో ఉన్నారట. ఇక డీసీసీ దక్కిన వారిలో కూడా కొందరు అసంతృప్తితో ఉన్నారు. యాదవ కురుమ కోటాలో మంత్రి పదవి ఆశించిన బీర్ల అయిలయ్యకు..భువనగిరి డీసీసీ అధ్యక్ష పీఠం కట్టబెట్టారు. దీంతో తనను జిల్లాకే పరిమితం చేస్తున్నారనే అసహనంతో ఉన్నారట అయిలయ్య. మరో ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్ కూడా అసంతృప్తితో ఉన్నారట. కాంగ్రెస్ తరపున గెలిచిన ఎంబీసీ ఎమ్మెల్యేల్లో తాను ఒక్కడినే ఉన్నానని..మంత్రివర్గంలో చోటు కల్పించాలని కోరుతుంటే మరోసారి పెద్దపల్లి జిల్లాకే డీసీసీ అధ్యక్షుడిగా ఎంపిక చేశారని నిరాశలో ఉన్నారట. అసంతృప్తులు, నిట్టూర్పులు ఇలా ఉంటే..ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ డీసీసీల ఎంపిక కోసం మొదట్లో పెట్టిన రూల్స్ అన్నీ బ్రేక్ అయ్యాయి. ఒక్క పోస్టుకు ఒక్కరే ఉండాలని చెబితే..5 మంది ఎమ్మెల్యేలు, ముగ్గురు కార్పొరేషన్ ఛైర్మన్లు, 12మంది పార్టీ వైస్ ప్రెసిడెంట్లకు డీసీసీలలో చోటు దక్కింది. గతంలో డీసీసీలుగా పని చేసిన వారు స్వచ్ఛందంగా తప్పుకోవాలనే నిబంధన పెట్టినా..నాగర్ కర్నూల్ డీసీసీగా కొనసాగుతున్న వంశీకృష్ణకే మరోసారి అవకాశం ఇచ్చారు. ప్రస్తుతం డీసీసీలుగా ఉన్న వారి కుటుంబ సభ్యులకు నో ఛాన్స్ అని చెప్పారు. కానీ సిద్దిపేట జిల్లా డీసీసీ పోస్ట్‌ను..ఇప్పటి వరకు డీసీసీగా ఉన్న నర్సారెడ్డి కూతురు అంక్షారెడ్డికి ఇచ్చారు. ఇంకా మిరాకిల్ ఏంటంటే..డీసీసీ పోస్టుకు దరఖాస్తు కూడా చేయని శివసేనారెడ్డికి వనపర్తి జిల్లా పగ్గాలు కట్టబెట్టడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఇలా ఎంపిక చేసేట్లు అయితే..ఏఐసీసీ పరిశీలకుల పర్యటనల పేరుతో హంగామా ఎందుకు చేశారంటూ ప్రశ్నిస్తున్నారు లీడర్లు. మొత్తం మీద డీసీసీల ఎంపిక కాంగ్రెస్ పెద్దలకు తలనొప్పిగా మారిందట. పంచాయితీ ఎన్నికల ముందు నేతల మధ్య విభేదాలు పార్టీకి నష్టం చేస్తాయని జిల్లా నేతలు ఆందోళన చెందుతున్నారు. ఈ ఇష్యూను హస్తం పార్టీ పెద్దలు ఎలా సాల్వ్ చేస్తారో చూడాలి.

# ఎకరం ఏకంగా రూ. 137.25 కోట్లు



**హైదరాబాద్ :** హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగం బలంగా ఉందని నిరూపిస్తూ.. కోకాపేట నియోపోలిస్ భూముల వేలంలో రికార్డు ధరలు పలికాయి. హెచ్ఎండీఏ నిర్వహించిన ఈ వేలంలో ఎకరం భూమి అత్యధికంగా రూ. 137.25 కోట్లు పలికింది. ఔటర్ రింగ్ రోడ్డు, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, అంతర్జాతీయ విమానాశ్రయానికి దగ్గరగా ఉండటం, అత్యాధునిక మౌలిక వసతులు, ఎన్ని ఫ్లోర్లయినా నిర్మించుకునే స్వేచ్ఛ వంటి కారణాల వల్ల ఈ ధరలు పెరిగాయి. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో.. ముఖ్యంగా హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ రంగం ఎంత వేగంగా దూసుకుపోతుందో చెప్పడానికి కోకాపేట నియోపోలిస్ లేఅవుట్‌లో జరిగిన తాజా భూముల వేలం ఒక చక్కని ఉదాహరణ. ఇటీవలి కాలంలో భూముల ధరలు రికార్డు స్థాయిని దాటి.. అంచనాలకు అందని విధంగా అమ్ముడుపోతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ) నిర్వహించిన ఈ వేలంలో ఎకరం భూమి అత్యధికంగా రూ. 137.25 కోట్లు పలకడం రియల్ ఎస్టేట్ రంగం బలాన్ని సూచిస్తోంది. సాధారణంగా భూముల ధరలను పెంచే అంశాల్లో.. రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు వంటి సదుపాయాలు మెరుగ్గా ఉండటం.. ప్రముఖ ఐటీ కేంద్రాలు, ఆర్థిక జిల్లాలు (ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్) , పారిశ్రామిక ప్రాంతాలకు దగ్గరగా ఉండటం.. అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించే విధానాలు ఉన్నాయి. ఈ మూడు అంశాలు హైదరాబాద్ చుట్టూ ఉన్న ప్రాంతాల్లో బలంగా ఉన్నాయి. ముఖ్యంగా రాయదుర్గం, కోకాపేట వంటి ప్రాంతాలు ఐటీ హబ్‌లకు దగ్గరగా ఉండటం వల్ల భూముల విలువ ఊహించని విధంగా పెరుగుతోంది. ఇటీవల రాయదుర్గంలో జరిగిన మరో వేలంలో ఎకరం భూమి కనీస ధర రూ. 101 కోట్లుగా నిర్ణయిస్తే.. వేలంలో అది రూ. 177 కోట్లు పలికింది. ఈ పరిస్థితి రాష్ట్ర రాజధాని ప్రాంతంలో భూముల కోసం సంస్థలు ఎంత పోటీ పడుతున్నాయో స్పష్టం చేస్తోంది. కోకాపేటలోని నియోపోలిస్ లేఅవుట్ ప్రాంతంలో భూములు రికార్డు ధర పలకడానికి బలమైన కారణాలు ఉన్నాయి. వాటిలో.. గ్లోబల్ స్టాండర్డ్స్ ఒకటి. హెచ్ఎండీఏ ఈ లేఅవుట్‌ను సుమారు రూ. 300 కోట్ల వ్యయంతో అత్యున్నత ప్రమాణాలతో అభివృద్ధి చేసింది. 45 మీటర్ల వెడల్పైన రోడ్లు, భూగర్భ డ్రైనేజీ, విద్యుత్ సౌకర్యాలు, ప్రత్యేక సైక్లింగ్ ట్రాక్‌లు వంటి అత్యాధునిక మౌలిక వసతులను కల్పించారు. ఇక్కడ ప్లాట్లను కొనుగోలు చేసిన వారికి ఆకాశమే హద్దుగా భవనాలను నిర్మించుకోవడానికి అనుమతులు ఇస్తున్నారు. దీనివల్ల బహుళ అంతస్తుల వాణిజ్య భవనాలు, నివాస సముదాయాలు నిర్మించేందుకు అంతర్జాతీయ సంస్థలు ఆసక్తి చూపుతాయి. కోకాపేట ప్రాంతం ఒకవైపు 'ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్)'కు కేవలం 2 కిలోమీటర్ల దూరంలో ఉంది. దీంతో నగరం చుట్టూ ఎక్కడికైనా త్వరగా చేరుకోవచ్చు. మరోవైపు రాయదుర్గం ఐటీ కంపెనీలు, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌కు చాలా దగ్గరగా ఉంది. మరో అంశం.. విమానాశ్రయానికి అనుసంధానం. అంతర్జాతీయ విమానాశ్రయం కేవలం 20 నిమిషాల్లో చేరుకునే సౌకర్యం ఉండటం వలన.. దేశ విదేశీ బడా కంపెనీలు తమ కేంద్రాలను ఇక్కడ ఏర్పాటు చేయడానికి ఉత్సాహం చూపిస్తున్నాయి. ఈ అన్ని కారణాల వల్ల కోకాపేట నియోపోలిస్ ప్లాట్‌లకు రికార్డు ధరలు పలికాయి. సర్వే నంబర్ 18 లోని 5.31 ఎకరాల భూమికి ఎకరానికి రూ. 137.25 కోట్ల ధర పలికింది.

# ఎమ్మెల్యే సోదరుడి ఆస్తులు అటాచ్ మెంట్




**హైదరాబాద్ :** అక్రమ మైనింగ్, మనీలాండరింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి సోదరుడు గూడెం మధుసూదన్‌రెడ్డి యజమానిగా ఉన్న సంతోష్ శాండ్ అండ్ గ్రానైట్ సప్లై సంస్థకు చెందిన సుమారు రూ. 80.05 కోట్ల విలువైన ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) హైదరాబాద్ విభాగం జప్తు చేసింది. ఈ మేరకు ఈడీ కార్యాలయం అధికారిక ప్రకటన విడుదల చేసింది. సంతోష్ శాండ్ అండ్ గ్రానైట్ సప్లై సంస్థ తమకు కేటాయించిన క్వారీ పరిమితికి మించి తవ్వకాలు జరపడంతో పాటు, ప్రభుత్వానికి సంబంధించిన ఇతర భూముల్లోనూ అక్రమ మైనింగ్‌కు పాల్పడింది. దీనివల్ల ప్రభుత్వ ఖజానాకు భారీగా నష్టం వాటిల్లిందని అధికారులు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుల ఆధారంగా పటాన్‌చెరు పోలీస్ స్టేషన్‌లో గూడెం మధుసూదన్‌రెడ్డిపై గతంలో కేసు నమోదైంది. పోలీసుల దర్యాప్తులో తేలిన వివరాల ప్రకారం.. ఈ అక్రమ మైనింగ్ వల్ల రాయల్టీ రూపంలో ప్రభుత్వానికి రూ. 39.08 కోట్ల నష్టం వాటిల్లింది. అయితే నిందితులు ఈ అక్రమ కార్యకలాపాల ద్వారా సుమారు రూ. 300 కోట్లు లబ్ధి పొందారని వెల్లడైంది. పోలీసుల దర్యాప్తు ఆధారంగా ఈడీ మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టింది. ఈ క్రమంలో గతంలోనే సోదాలు నిర్వహించి, కీలక ఆస్తి పత్రాలను స్వాధీనం చేసుకుంది. సంతోష్ శాండ్ అండ్ గ్రానైట్ సప్లై సంస్థకు కేటాయించిన మైనింగ్ లైసెన్సును మధుసూదన్‌రెడ్డి, జి. విక్రమ్‌రెడ్డి భాగస్వాములుగా ఉన్న జీవీఆర్ ఎంటర్‌ప్రైజెస్‌కు సబ్-కాంట్రాక్టుకు ఇచ్చారు. ఈ విధంగా లైసెన్సును బదిలీ చేయడం నిబంధనల ప్రకారం చెల్లదని ఈడీ పేర్కొంది. మైనింగ్ ఉత్పత్తుల అమ్మకాలు చాలావరకు నగదు రూపంలోనే జరిగాయని, తద్వారా అక్రమ ఆదాయాన్ని దాచిపెట్టినట్లు ఈడీ వెల్లడించింది. అక్రమ మైనింగ్ ద్వారా ఆర్జించిన సొమ్మును ఉపయోగించి మధుసూదన్‌రెడ్డి బినామీల పేర్ల మీద పెద్ద మొత్తంలో ఆస్తులను కొనుగోలు చేసినట్లు దర్యాప్తులో తేలింది. ఈ నేరకు ఈడీ మొత్తం రూ. 80.05 కోట్ల విలువైన ఆస్తులను జప్తు చేసింది. ఇందులో స్థిరాస్తులు రూ. 78.93 కోట్లు, బినామీల పేర్ల మీద కొనుగోలు చేసిన 81 ఆస్తులు, చరాస్తులు రూ. 1.12 కోట్లు, నిందితుల పేర్లమీద ఉన్న ఫిక్స్‌డ్ డిపాజిట్లు కలిపి మొత్తం రూ. 80.05 కోట్లు సీజ్ చేశారు

## మోగిన నగారా

-మొదటిపేజీ తరువాయి

చేశారు. డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో పోలింగ్ జరుగుతుందని ఆమె తెలియజేశారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ జరుగుతుందని, ఆ తర్వాత మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపడతామని ఆమె అన్నారు. ఎన్నికల షెడ్యూల్‌ను సెప్టెంబర్ 29న ప్రకటించామని, కొన్ని కారణాల వల్ల అక్టోబర్ 9న షెడ్యూల్‌పై స్టే వచ్చిందని ఆమె గుర్తు చేశారు. తొలి దశలో 4,200 సర్పంచ్ స్థానాలకు, 37,440 వార్డులకు... రెండో విడతలో 4,333 సర్పంచ్ స్థానాలకు, 38,350 వార్డులకు... మూడో విడతలో 4,159 సర్పంచ్ స్థానాలకు, 36,452 వార్డులకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఆమె పేర్కొన్నారు. రాష్ట్రంలో మొత్తం 1.66 కోట్ల మంది గ్రామ ఓటర్లు ఉన్నారని ఆమె తెలిపారు. తొలి విడత పోలింగ్‌కు సంబంధించిన నామినేషన్లను నవంబర్ 27 నుంచి స్వీకరిస్తారు. రెండో విడత ఎన్నికలకు నవంబర్ 30 నుంచి, మూడో విడత ఎన్నికలకు డిసెంబర్ 3 నుంచి నామినేషన్లను స్వీకరించనున్నట్లు ఆమె వెల్లడించారు.

## జీహెచ్ఎంసీలో లోకల్‌బాడీలు

-మొదటిపేజీ తరువాయి

కలపాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. జీహెచ్ఎంసీని అలాగే ఉంచాలా... లేక విభజించాలా అనేది భవిష్యత్‌లో నిర్ణయం తీసుకుంటాం.. రాబోయే పదేళ్ళకు సరిపడే విద్యుత్ అవసరం పై సుధీర్ఘంగా చర్చించాం. 2 వేల మెగావాట్ల పంప్ స్టోరేజ్ పవర్ కొనుగోలు చేయాలని నిర్ణయం తీసుకున్నాం. విద్యుత్ వ్యవస్థ లో పారదర్శకత కోసమే కొత్త డిస్కం ఏర్పాటు చేస్తున్నాం. కొత్తగా స్థాపించే పరిశ్రమలకు తామంతట తామే విద్యుత్ ఉత్పత్తి చేసుకునే అవకాశం కల్పించాలని నిర్ణయించాం. ప్రభుత్వ అంతర్గత విషయాలు బయటకు చెప్పేవారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. ఈ అంశంపై కూడా కేబినెట్ లో చర్చ జరిగింది. దీనికి పై ఎంక్వైరీ జరుగుతుంది అని శ్రీధర్‌బాబు అన్నారు.

**ఇంకా కేబినెట్ నిర్ణయాలు ఏంటంటే..**

విద్యుత్ ఉత్పాదన పెంచేందుకు 3 వేల మెగావాట్ల కోసం టెండర్లకు ఆహ్వానం
హైదరాబాద్ లో అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్ సిస్టమ్‌కు ఆమోదం
విద్యుత్ నెట్‌వర్క్ వైర్లన్నీ అండర్‌గ్రౌండ్‌లోనే ఉండేలా ప్రణాళిక అమలు
మహా నగరాన్ని 3 విభాగాలు విభజించి అండర్ గ్రౌండ్ పనులు
రాష్ట్రంలో మూడో డిస్కం ఏర్పాటునకు ఆమోదం
మిషన్ భగీరథ, మెట్రో వాటర్ సప్లై కొత్త డిస్కం పరిధిలోకి
ఇప్పుడున్న విధానంలోనే పరిశ్రమలకు విద్యుత్ సరఫరా
సోలార్ విద్యుత్ కొనుగోలుకు ఆమోదం
రామగుండం థర్మల్ పవర్ ప్లాంట్‌ను ఎన్‌టీపీసీ ఆధ్వర్యంలో నిర్మించాలని నిర్ణయం
ములుగు మండలం లోని జగ్గన్న పేట గ్రామంలో స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటుకు 40 ఎకరాల కేటాయింపు
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఇచ్చిన హామీ మేరకు ఏటీసీ ఏర్పాటు

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. సబ్ కమిటీ రికమండేషన్ ప్రకారమే ఇండస్ట్రియల్ పాలసీ జరిగింది. ఔటర్ రింగ్ రోడ్డు లోపల కాలుష్య రహిత నగరం గా మార్చడం కోసమే ఈ నిర్ణయం. గత ప్రభుత్వాలు ప్రయత్నాలు చేశాయి.. మేమూ చేస్తున్నాం. ఇది సరైన నిర్ణయం. హరీష్ రావు, కేటీఆర్ రాజకీయ విమర్శలు మానుకోవాలి. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు రెఫరెండం అని కేటీఆర్ సవాల్ చేశారు. గతంలో ఇండస్ట్రీ మినిస్టర్ గా కాలుష్య పరిశ్రమలను ఓ ఆర్ ఆర్ కు అవతల వైపు మళ్లించాలని కేటీఆర్ నిర్ణయం తీసుకున్నారు. ఇండస్ట్రీ ఏరియా ను హౌసింగ్ ఏరియా మార్చి డబ్బులు దండుకున్నారు. కేటీఆర్ మాటల్లో రవ్వంత నిజం కూడా లేదు.

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఢిల్లీ పరిస్థితి హైదరాబాద్‌కు రావొద్దనే ఔటర్ లోపల ఉన్న పరిశ్రమలు తరలించాలని నిర్ణయం తీసుకున్నాం. కాలుష్యం నుంచి హైదరాబాద్ ను బయటపడేందుకు పరిశ్రమల తరలింపు చేపట్టాం. జనాభా లేని చోటుకు పరిశ్రమలు తరలించడమే మా ప్రయత్నం. ప్రభుత్వం కు లబ్ది చేకూరే నిర్ణయం పై కేటీఆర్ విమర్శలు చేయడం ఏంటి?. కేటీఆర్ తనకు కావాల్సిన వ్యక్తులకు ల్యాండ్ కన్జర్వేషన్ చేశారు. ఆయనలా తన మనుషులకు లబ్ది చేసేలా మా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోలేదు. మా పాలసీ అందరికీ ఉపయోగపడుతుంది అని అన్నారు.

## రేవంత్ రెడ్డి ఒక్క దెబ్బతో అదానీ, అంబానీలను క్రాస్ చేయాలని అనుకుంటున్నాడు..

-మొదటిపేజీ తరువాయి

తెలిపారు. మేం అధికారంలో ఉన్నప్పుడు కూడా పారిశ్రామిక భూముల రెగ్యులరైజేషన్ ప్రతిపాదనలు వచ్చాయని తెలిపారు. కాలుష్యం లేని పరిశ్రమలు లేదా కంపెనీలు ఏర్పాటు చేయాలని సూచించామని చెప్పారు. అందుకే మేం గ్రిడ్ పాలసీ తీసుకొచ్చామని చెప్పారు. గతంలో 50 శాతం ఐటీ ఆఫీసులకు, 50 శాతం ఇతర అవసరాల కోసం ప్రభుత్వానికి తగిన ఫీజులు కట్టినంకనే అవకాశం ఇచ్చామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రైవేటు వ్యక్తుల లాభం కోసం ధారాదత్తం చేస్తోందని అన్నారు. భూదందాపై విద్యార్థి నాయకులు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. హిల్ట్ పాలసీపై కౌన్సిల్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు నిలదీశారని కేటీఆర్ గుర్తుచేశారు. దాదాపు 9,292 ఎకరాలు ధారాదత్తం చేసేందుకు హిల్ట్ పాలసీని తీసుకొస్తున్నారని కేటీఆర్ తెలిపారు. దాదాపు ఆ భూములన్నింటికీ రేవంత్ సోదరులు, అనుయాయులు ఒప్పందాలు చేసుకున్నారని పేర్కొన్నారు. లక్షన్నర గజం విలువ చేసే భూమికి 10 వేలు కడితే చాలని పాలసీ తెచ్చారని తెలిపారు. పారిశ్రామిక వాడల భూములను అమ్మి 4-5లక్షల కోట్ల కుంభకోణం చేయాలని చూస్తున్నాడని అన్నారు. అంబానీ, అదానీలను ఒకే దెబ్బకు క్రాస్ చేయాలని రేవంత్ రెడ్డి స్కెచ్ వేశారని తెలిపారు. రేవంత్ రెడ్డి మనుమలు, మునిమలు కూర్చొని తిన్నా కూడా అరిగిపోని ఆస్తిని వెనకేసుకోవాలని ఈ స్కామ్‌కు తెరతీశాడని చెప్పారు. తెలంగాణ వనరులను కాపాడుకునే బాధ్యత విద్యార్థులకు కూడా ఉందని తెలిపారు. విద్య, ఉపాధి, కాంట్రాక్టులు, రాజకీయాల్లో 42 శాతం కోటా ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చారని పేర్కొన్నారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో బీసీలకు కాంగ్రెస్ అనేక హామీలిచ్చిందని తెలిపారు. స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ల పెంపు కోర్టు ఆపింది.. మిగతావి ఎవరు ఆపారని ప్రశ్నించారు. అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇస్తే ముస్లింలందరికీ న్యాయం జరుగుతుందా అని ప్రశ్నించారు. ముస్లింలకు 4 వేల కోట్లు బడ్జెట్‌లో పెడతామని.. పెట్టలేదని మండిపడ్డారు. తెలంగాణపై బీఆర్ఎస్‌కు ఉన్న ప్రేమ ఏ పార్టీకి ఉండదని కేటీఆర్ అన్నారు. తెచ్చిన తెలంగాణను కాపాడుకోవాల్సిన బాధ్యత మనదే అని పేర్కొన్నారు. తెలంగాణ వనరులను కాపాడుకునే బాధ్యత విద్యార్థులకు కూడా ఉందని తెలిపారు. కాంగ్రెస్ అరాచకాలపై విద్యార్థి రణభేరీ మోగించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. నాయకులు సమాజం నుంచి వస్తారు.. నాయకుల చుట్టూ తిరిగితే నాయకులు కారని వ్యాఖ్యానించారు.

## మాట ఇస్తే... తప్పే ప్రసక్తే లేదు

**హైదరాబాద్:** స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ రిలీజ్ నేపథ్యంలో కరీంనగర్ బీజేపీ ఎంపీ, కేంద్ర మంత్రి బండి సంజయ్ బంపరాఫర్ ప్రకటించారు. తమ పార్టీ బలపరిచే అభ్యర్థులను ఏకగ్రీవం చేస్తే.. రూ.10 లక్షల ప్రోత్సాహక నిధులిస్తానంటూ ప్రకటించారాయన. మాట ఇస్తే... తప్పే ప్రసక్తే లేదు. ఏకగ్రీవ పంచాయతీలకు రూ.5 లక్షల ఇన్సెంటివ్ ఇస్తానని బీఆర్ఎస్ మాట తప్పింది. కాంగ్రెస్ ప్రభుత్వం వద్ద నయాపైసా నిధుల్లేవు. నిధులు తెచ్చేది, ఇచ్చేది కేంద్ర ప్రభుత్వమే. ఎన్నికలు జరిగేది కూడా కేంద్ర నిధుల కోసమే. కాబట్టి ఆలోచించి నిర్ణయం తీసుకోండి. పొరపాటు చేస్తే 5 ఏళ్ల నరక యాతన తప్పదు అంటూ కీలక వ్యాఖ్యలే చేశారాయన.

తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికల నగారా మోగింది. మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం మంగళవారం సాయంత్రం షెడ్యూల్ రిలీజ్ చేసింది. షెడ్యూల్ రిలీజ్ నేపథ్యంలో రాష్ట్రంలో తక్షణమే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధాన అధికారి ఐఏఎస్ రాణి కుముదిని దేవి మీడియా ముఖంగా వెల్లడించారు.

**మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికలు**

ఫేజ్ 1లో కోసం.. నవంబర్ 27 నుండి నామినేషన్ స్వీకరణ డిసెంబర్ 11న పోలింగ్
ఫేజ్2 కోసం.. 30 నవంబర్ నుండి నామినేషన్ స్వీకరణ డిసెంబర్ 14న పోలింగ్
ఫేజ్3 కోసం.. డిసెంబరు 3 నుండి నామినేషన్ స్వీకరణ డిసెంబర్ 17న పోలింగ్

## సంపాదకీయం

# రాజ్యాంగ నిర్దేశంలో నడుస్తున్నామా!


భారత రాజ్యాంగాన్ని 26 నవంబర్ 1949న సభలో ఆమోదించిన శుభ సందర్భానికి గుర్తుగా ప్రతి ఏట 26 నవంబర్ రోజు 76వ "భారత రాజ్యాంగ దినోత్సవం" లేదా "సంవిధాన్ దివస్" ఘనంగా, సగర్వంగా జరుపుకోవడం ఆనవాయితీగా మారింది. దేశ చట్టపరమైన పునాదులు వేసిన రోజుగా ఈ రోజును జాతీయ ప్రతిబింబ దినంగా అత్యంత దేశ భక్తితో జరుపుకోవడం పరిపాటిగా, ప్రతి పౌరుడి కనీస కర్తవ్యంగా మారింది. రాజ్యాంగంలో పొందుపరిచిన మానవ మౌళిక హక్కులు, పౌరుల కనీస బాధ్యతలు, సమన్యాయం, సమానత్వం, స్వేచ్ఛ సూత్రాలు భారతీయ హృదయానికి ఊపిరిగా నిలుస్తున్నది. 2015లో భారత ప్రభుత్వం సంవిధాన్ దివస్ పాటించడం ప్రారంభమై వార్షిక ఉత్సవంగా మారింది. ఇదే రోజు "జాతీయ న్యాయ దినోత్సవం" లేదా "నేషనల్ లా డే" పాటించడం కూడా జరుగుతోంది. భారత రాజ్యాంగం ద్వారా రాజ్యాంగ అక్షరాస్యత, పౌరుల బాధ్యతలు, ప్రజాస్వామ్య విలువలు, యువతరాలను అనుసంధానం చేయడం కూడా ప్రధానంగా జరుగుతోంది. భారత్‌కు స్వాతంత్ర్యం రావడం 1945 నాటికే ఖరారు కావడంతో డిసెంబర్ 1946లో 389 మంది ఉద్ధండులుతో రాజ్యాంగ పరిషత్ (అసెంబ్లీ) ఏర్పాటు అయ్యింది. దేశ విభజన అనంతరం రాజ్యాంగ పరిషత్ సభ్యుల సంఖ్యను 299కి కుదించారు. రాజ్యాంగ ముసాయిదాను 21 ఫిబ్రవరి 1948 నాటికే పూర్తి చేశారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అధ్యక్షతన 04 నవంబర్ 1948 రోజున రాజ్యాంగ సభలో అధికారికంగా రాజ్యాంగ ముసాయిదాను ప్రవేశపెట్టిన కీలక ఘట్టం తర్వాత రాజ్యాంగ ముసాయిదాపై తొలి పఠనం ప్రారంభమైనది. ఈ రోజున రాజ్యాంగ ముసాయిదాపై లోతైన చర్చలు, సవరణలు ప్రతిపాదించడం జరిగింది. నాటి రాజ్యాంగ సభ(కాన్‌స్టిట్యుయెంట్ అసెంబ్లీ)లో ప్రతి సభ్యుడికి రాజ్యాంగ ముసాయిదా కాపీని అందించారు. తదుపరి 04 నవంబర్ నుంచి 09 నవంబర్ 1948 వరకు మొదటి పఠనం జరిగింది. ముసాయిదాపై దాదాపు 10 రోజున పాటు చర్చలు జరిగిన పిమ్మట 17 నవంబర్ 1948 వరకు కొనసాగాయి. రాజ్యాంగ సభలోని నాటి సభ్యులు రాజ్యాంగ ముసాయిదాలోని పలు అంశాలపై చర్చలు జరిపి సూచనలు, సవరణలు తెలియజేశారు. తదుపరి వివిధ అధికారిక వాటాదారుల సూచనల ఆధారంగా కొన్ని సవరణలు కూడా జరిగాయి. భారత రాజ్యాంగాన్ని 2 ఏండ్ల 11 నెలల, 18 రోజుల్లో తయారు చేయడం జరిగింది. రాజ్యాంగ సభ 11 సార్లు, 165 రోజుల పాటు సమావేశం అయ్యింది. ఇందులో 114 రోజులు రాజ్యాంగ రాతప్రతిపై చర్చకు వెచ్చించారు. రాతప్రతిలో 7,635 సవరణలు ప్రతిపాదించగా, అందులో 2,473 ప్రతిపాదనలను పరిశీలించి, చర్చించి, పరిష్కరించింది. భారత రాజ్యాంగాన్ని 26 నవంబర్ 1949న సభలో ఆమోదించారు. 24 జనవరి 1950న 284 మంది రాజ్యాంగ సభ్యులు చిరు జల్లు పడుతున్న శుభవేళ సంతకాలు చేసారు. 26 జనవరి 1950 రోజున భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన వేళ మనం గణతంత్ర దినోత్సవాన్ని ప్రతి ఏట ఒక పరమ పవిత్ర పర్వదినంగా, ఘనంగా నిర్వహించుకుంటున్నాం. ఆ రోజున భారత రాజ్యాంగ సభ రద్దయి, తాత్కాలిక పార్లమెంట్‌గా మారింది. 1952లో జరిగిన తొలి సాధారణ ఎన్నికల్లో కొత్త పార్లమెంట్ ఏర్పడింది. స్వతంత్ర భారత రాజ్యాంగాన్ని తయారు చేయడానికి ఒక రాజ్యాంగ సభ లేక రాజ్యాంగ పరిషత్‌ను ఏర్పాటు చేశారు. ఈ సభలో రాష్ట్ర శాసనసభల ద్వారా ఎన్నికైన సభ్యులు 292, భారత్ సంస్థానాల నుండి ఎన్నికైన సభ్యులు 93 మంది, ఛీఫ్ కమీషనర్ ప్రావిన్సుల ప్రతినిధులు నలుగురు కలిపి మొత్తం 389 మంది ఉన్నారు. రాజ్యాంగ సభ తొలి సమావేశం పార్లమెంట్ భవనంలో 09 డిసెంబర్ 1946న జరిగింది. జవహర్ లాల్ నెహ్రూ, మౌలానా అబుల్ కలాం ఆజాద్, సర్దార్ పటేల్, ఆచార్య కృపలానీ, డా రాజేంద్రా ప్రసాద్?, సరోజినీ నాయుడు, బి ఆర్ అంబేద్కర్, టంగుటూరి ప్రకాశం పంతులు, పట్టాలి సీతారామరాజు మొదలైన సభ్యులు ఉన్నారు. రాజ్యాంగ రాతప్రతిని తయారు చేయడానికి బి ఆర్ అంబేద్కర్ అధ్యక్షతన డ్రాఫ్టింగ్ కమిటీని ఏర్పాటు చేసారు. భారత రాజ్యాంగంలో అవతారిక, ప్రాథమిక హక్కులు, ప్రాథమిక విధులు, ఆదేశిక సూత్రాలు, కార్యనిర్వాహక వ్యవస్థ (ప్రభుత్వం, రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, ప్రధాన మంత్రి, కేంద్ర మంత్రి మండలి), శాసన వ్యవస్థ (పార్లమెంట్, ప్రధాన న్యాయమూర్తి, హైకోర్టు, జిల్లా కోర్టు), రాష్ట్రాలు (శాసన సభ, శాసన మండలి, గవర్నర్, ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రభుత్వం), ఎన్నికల వ్యవస్థ (రాజకీయ పార్టీలు, లోకసభ, రాజ్యసభ, రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, రాష్ట్ర పార్టీలు, రాష్ట్ర శాసన సభ, రాష్ట్ర శాసన మండలి, స్థానిక సంస్థల ఎన్నికలు) లాంటివి పొందుపరుచ బడ్డాయి. ప్రపంచంలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగంగా భారత రాజ్యాంగం సగర్వంగా నిలుస్తున్నది. ఇందులో అవతారిక, 448 అధికరణాలు, 12 షెడ్యూళ్ళతో కూడిన మహా గ్రంథం మన రాజ్యాంగం. మొదట్లో అవతారికలా భారత దేశాన్ని సర్వసత్తాక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా పేర్కొన్నారు. తదుపరి జరిగిన 42వ రాజ్యాంగ సమరణ ద్వారా సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా మార్చారు. నేటికి భారత రాజ్యాంగంలో మొత్తం 106 సవరణలు జరిగాయి. మొదటి రాజ్యాంగ సవరణ 1951లో జరుగగా, 106వ రాజ్యాంగ సవరణగా "నారీ శక్తి వందన్ చట్టం(చట్ట సభల్లో మహిళలకు మూడింట ఒక వంతు రిజర్వేషన్లు)" 2023లో జరిగింది. ఈ రోజు వేదికగా ప్రవేశిక పఠనం, విద్యా కార్యక్రమాలు, డాక్టర్ అంబెద్కర్‌కు నివాళులు, అవగాహన కార్యక్రమాలు, ప్రభుత్వ కార్యక్రమాలు జరగడం పరిపాటిగా మారింది. జాతీయ గుర్తింపును బలోపేతం చేయడం, చట్టపరమైన చైతన్యం, చట్ట పాలన, చారిత్రక వారసత్వం, పౌరుల భాగస్వామ్యం కోరడం, రాజ్యాంగ రూపకర్తల్ని గుర్తు చేసుకోవడం లాంటి కారణాలతో ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. భారత రాజ్యాంగం దేశ ప్రజలకు శాంతి, సమైక్యత, సంపద, సౌభాగ్యాలను అందించే మహా గ్రంథంగా మనకు మార్గనిర్దేశనం చేస్తున్నది. సమయానుకూలంగా, ప్రాధాన్యతాక్రమంలో భారత రాజ్యాంగంలో సవరణలు చేస్తున్నాం. రాజ్యాంగం గురించి తెలుసుకోవడం మాత్రమే ముఖ్యం కాదని, దానిని తూచా తప్పకుండా పాటించాలనా మరిచిపోరాదు. రాజ్యాంగాన్ని వ్యతిరేకిస్తే భరతమాత పౌరులుగా జీవించే హక్కును కోల్పోతారు. భారతీయులకు పరమ పవిత్ర జీవన గ్రంథంగా భారత రాజ్యాంగం సదా పూజించబడాలి, ఆచరణ మార్గం చూపాలి.

# వందేమాతరంపై మళ్లీ రాజకీయ వివాదం




దేశ చరిత్ర, సంస్కృతి, స్వాతంత్ర్య పోరాటాన్ని కలుపుతూ నిలిచే ప్రతీకల్లో 'జన గణ మన', 'వందేమాతరం' అగ్రస్థానంలో ఉంటాయి. ఈ సంవత్సరం వందేమాతరం గీతం ప్రచురితమై 150 ఏళ్లు పూర్తవుతుండగా, దేశవ్యాప్తంగా సంబరాలు ప్రారంభమయ్యాయి.అయితే ఈ వేడుకల నడుమ, దేశాన్ని కలుపుకోవాల్సిన ఈ గీతం మళ్లీ రాజకీయ వివాదాల కేంద్రంగా మారింది. దీంతో వందేమాతరం చరిత్ర, దాని సంక్షిప్తీకరణ, స్వాతంత్ర్య సమరయోధుల నిర్ణయాలు.. ఇవి మరోసారి ప్రజల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. నవంబర్ 7న దేశ రాజధాని ఢిల్లీలో వందేమాతర సంబరాలని అధికారికంగా ప్రధాని మోడీ ప్రారంభించారు. అయితే దేశ ఐక్యతకు ప్రతీకగా నిలిచిన వందేమాతర సంస్కృతి సందర్భాన్ని సైతం నరేంద్ర మోడీ అనవసర వివాదాలకు, విభజన రాజకీయాలకూ వేదికగా వాడుకోవడానికి ప్రయత్నిస్తున్నారు అందులో భాగంగా.. '90 యేళ్ల క్రితం..1937లో నెహ్రూ నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ ఉద్దేశపూర్వకంగా వందేమాతరం పాటను ముక్కలు చేసింది, పాటలోని కొన్ని చరణాలను తొలగించింది, దాని కారణంగా పాట ఆత్మ వేరు చేయబడింది, ఈ చర్య దేశ విభజనకు బీజం లాంటిది' అంటూ మోడీ అన వసర వివాదానికి తెర లేపారు. పైగా వందేమాతర గీతానికి జరిగిన అన్యాయం గురించి నేటి యువతరం తెలుసుకో వాలని, కాంగ్రెస్ నాయకులను ప్రశ్నించాలని మోడీ దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. అయితే గతంలోని పాలకులు అధికారాన్ని అనుభవిస్తూ, ఏమైనా తప్పులు చేసి ఉంటే.. ప్రశ్నించడంలో అర్థం ఉంది కానీ, దేశం బ్రిటిష్ వాడి దాస్య శృంఖలాల్లో నలిగిపోతున్న వేళ.. స్వాతంత్ర్య పోరాటాన్ని ముందుంచి నడిపించి, దేశ ప్రజలకు మార్గ నిర్దేశనం చేస్తున్న సమయంలో.. ఆ స్వాతంత్ర్య సమర యోధులు చేసిన పనులలో తప్పులు వెదకడమంటే.. దుస్సాహసమే అవుతుంది! 1937లో మన స్వాతంత్ర్య సమర యోధులు చేసింది వందేమాతరం పాటను ముక్కలు చేయడం కాదు.. దేశవ్యాప్త స్వాతంత్ర్య ఉద్యమంలో భాగంగా సామాన్య ప్రజలు పాడడానికి అనుకూలంగా ఉన్న చరణాలను మాత్రమే స్వీకరించి, బాణీ కట్టి సంగీతాన్ని జోడించి ప్రచారం చేసారు.. బంకించంద్ర చటర్జీ రాసిన వందేమాతర గీతాన్ని మొదట 1875లో నాటి ప్రముఖ బెంగాలీ పత్రిక 'బంగ్లా దర్శన్' అనే పత్రికలో అచ్చు వేసారు. బంగ్లా దర్శన్‌లో దర్శనమిచ్చిన వందేమాతర గీతంలో కేవలం రెండు చరణాలు మాత్రమే ఉన్నవి. 1883లో బంకించంద్ర రచించిన 'ఆనంద మఠ్' నవలలో ఈ పాటను జతపరిచారు. నవలలో జతపరిచే నాటికి.. మరో నాలుగు చరణాలు జోడించబడి, పాట నిడివి ఆరు చరణాలకు పెరిగింది. ఇది నాటి అవిభక్త బెంగాల్ ప్రాంతాన్ని మాతగా వర్ణిస్తూ సాగిన పాట అది. నేటి ఒడిశా, బీహారులతో పాటు ప్రత్యేక దేశంగా మారిన బంగ్లాదేశ్ ప్రాంతం కూడా నాటి అవిభక్త బెంగాల్‌లో భాగంగా ఉండేవి. అప్పుడు ఆ ఉమ్మడి రాష్ట్రం జనాభా ఏడు కోట్లు.. అందుకే వందేమాతర గీతం మూడవ చరణం మొదటి పంక్తిలో 'సప్తకోటి కంఠ కలకల నినాద కరలే' అని ఉంటుంది. ఆరు చరణాల పాటను సామాన్య ప్రజల్లో ప్రచారం చేయడం కష్టం. ఉద్యమ అవసరాల కోసం.. ఉత్తేజపరిచే ఆ గీతాన్ని ప్రజలకి మరింత చేరువ చేయాలనే సదుద్దేశంతోనే.. వందేమాతర గీతపు మొదటి రెండు చరణాలకు బాణీ కట్టించి.. స్వాతంత్ర ఉద్యమ సభలలో వినిపించడం మొదలు పెట్టారు. నాడు మన జాతీయ నాయకులు చేసిన ఆ చర్యను 'ముక్కలు చేయడం' అని బుద్ధి ఉన్నవాడెవడూ అనలేదు. దానికి సంక్షిప్తీకరణ (అబ్రిడ్జిమెంట్) అనే గౌరవనీయమైన పేరు ఉన్నది. ప్రజా శ్రేణులను కదిలించడానికి.. ఉద్యమ గీతాల సంక్షిప్తీకరణ అంతటా జరుగుతున్నదే. అది తప్పెలా అవుతుంది? ఈ సంక్షిప్తీకరణ నిర్ణయాన్ని తీసుకున్న నాటి కాంగ్రెస్ సబ్ కమిటీలో జవహర్‌లాల్ నెహ్రూతో పాటు సుభాష్ చంద్రబోస్, ఆచార్య నరేంద్ర దేవ్, గురుదేవ్ రవీంద్రనాద్ ఠాగూర్, అబుల్ కలాం ఆజాదులూ ఉన్నారు. వారందరి సమిష్టి నిర్ణయం అది. జనగణమన గీతపు సంక్షిప్తీకరణను నేటికీ మన కేంద్ర ప్రభుత్వ అధికారిక కార్య క్రమాలలో వాడుతున్నాం. అందులో ఎలాంటి తప్పును ఎవ్వరూ వెతకడం లేదు. వందేమాతర గీత సంక్షిప్తీకరణ నిర్ణయాలు మన దేశ చరిత్రలో రెండుమార్లు జరిగాయి. మోడీ ఉటంకించిన 1937తో పాటు..1950లోను జరిగింది. ఈ మారు ఆ పని చేసింది భారతదేశపు రాజ్యాంగ సభ. దేశ స్వాతంత్ర్య సిద్ధి తర్వాత.. ప్రజలెన్నుకున్న రాజ్యాంగసభ కొలువు తీరినప్పుడు.. స్వతంత్ర్య భారత జాతీయ గానంగా జనగణమనకు, జాతీయ గీతంగా వందేమాతరంకు అధికారికంగా గుర్తింపు ఇవ్వడం జరిగింది. వందేమాతర గీతానికి అధికారిక గుర్తింపు ఇచ్చే సమయంలోనూ బంకింగ్‌చంద్ర చట్టర్జీ రచించిన మొత్తం 6 చరణాలలో మొదటి రెండు చరణాలను మాత్రమే స్వీకరించారు. మోడీ భాషలో చెప్పా లంటే 1937లో ఆ గీతానికి గాయ మైతే.. 1952లోనూ గాయమ యినట్టే! రాజ్యాంగ సభలో వందేమాతర సంక్షిప్తీకరణ నిర్ణయాన్ని ప్రతిపాదించింది బాబూ రాజేంద్రప్రసాద్ కాగా.. సమర్థించింది బీజేపీ పార్టీకి పూర్వరూపమైన భారతీయ జన సంఘ్ నాయకుడు శ్యామా ప్రసాద్ ముఖర్జీ! మోడీ ఆవేదన నిజంగా వందేమాతర గీతం గురించే అయి ఉంటే.. మొదటి నిర్ణయం తీసుకున్న నాయకులతో పాటు రెండో నిర్ణయం తీసుకున్న నాయకులను కూడా ఆయన విమర్శించి ఉండేవారు.. కానీ ఆయన అలా చేయలేదు. దీంతో ఆయన మనసులో ఉన్నది వేరే అని చెప్పకనే చెప్పారు! నేడు ప్రజల్ని రెచ్చగొట్టడం కోసం.. నాలుగు ఓట్ల కోసం.. మోడీ నెహ్రూని తిట్టగలరు కాని.. బాబూ రాజేంద్ర ప్రసాద్‌ను, శ్యామ్ ప్రసాద్ ముఖర్జీని ఏమీ అనలేరు పాపం! అదీ ఆయనకున్న సంకట స్థితి. అందుకే 1937 నిర్ణయం గురించి బాధతో మాట్లాడిన మోడీ.. 1950 నిర్ణయం గురించి వ్యూహాత్మకంగా మౌనం పాటించారని మనం అనుకోవాలి. ఏదేమైనా భారతదేశపు జాతీయ ఉద్యమ నాయకులు.. స్వాతంత్ర్య పోరాట సమయంలో చేసిన పనులలో తప్పులు వెతకడాన్ని, సమున్నత హిమాలయ శిఖరాలను చిన్నవిగా చూపించేందుకు ప్రయత్నించడాన్ని.. దేశ ప్రజలు క్షమించరు!

# రాజ్యాంగ ప్రతి రూపకర్త బి.ఎన్.రావు



బెనెగల్ నరసింహా రావు భారత దేశంలో దాదాపు తెర మరుగైన వ్యక్తి, కనుమరుగైన పేరు. బి.ఎన్.రావుగా నాడు సుపరిచితులయిన ఆయన భారత రాజ్యాంగం రూపొందించిన అసలు వ్యక్తి అని తెలిస్తే ఆశ్చర్యం కలుగక మానదు. రాజ్యాంగ ముసాయిదా కమిటీ అధ్యక్షులుగా బాబా సాహెబ్ ఎన్నుకోబడిన సందర్భంలో ఆయన అన్న మాటలు... "షెడ్యూల్డ్ కులాల ప్రయోజ నాలను కాపాడు కోవడం అనే ఒకే ఒక్క తలంపుతో వచ్చిన నాకు రాజ్యాంగ అసెంబ్లీలో ఇటువంటి మరింత బాధ్యతా యుతమ్కైన అధికారం చేపట్టమని నాకు అప్పగించా రు. రాజ్యాంగ అసెంబ్లీ నన్ను డ్రాఫ్టింగ్ కమిటీకి సభ్యుడిగా నన్ను ఎన్నుకున్నప్పుడు నేను చాలా ఆశ్చర్య పోయాను. అలాగే అంతకు మించి నేను ముసాయిదా కమిటీకి ఛైర్మన్ గా ఎన్నుకో బడినప్పుడు మరింత ఆశ్చర్య పడ్డాను. ఎందుకంటే అప్పటికే డ్రాఫ్టింగ్ కమిటీలో నాకన్నా మెరుగ్కైన, మరింత సమర్థవంతుల్కైన వారుండటం. అలాగే... "నాకు ఇచ్చిన క్రెడిట్ నిజంగా నాకు చెందినది కాదు. ఇది కొంతవరకు రాజ్యాంగ అసెంబ్లీకి రాజ్యాంగ సలహాదారు సర్ బిఎన్ రావుకు చెందినది, వారు ముసాయిదా కమిటీ పరిశీలన కోసం రాజ్యాంగం యొక్క కఠినమైన ముసాయిదాను సిద్ధం చేశారు" అని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 25 నవంబర్ 1949 న రాజ్యాంగ అసెంబ్లీలో తన ముగింపు ప్రసంగంలో పేర్కొనడాన్ని బట్టి నరసింహారావు ప్రతిభ, గొప్పతనం స్పష్టం అవుతున్నది. రాజ్యాంగ అసెంబ్లీ అధ్యక్షుడు డా. బాబు రాజేంద్ర ప్రసాద్ కూడా రాజ్యాంగ సంతకం రోజున....భారత రాజ్యాంగానికి "ప్రణాళికను దృశ్యమానం చేసి, పునాది వేసిన వ్యక్తి" అని బి.ఎన్.రావు కృషిని కీర్తిస్తూ చేసిన ప్రస్తావన రావు ప్రతిభను తేటతెల్లం చేస్తున్నది. 1887 ఫిబ్రవరి 26న సంప్రదా య బ్రాహ్మణ మేధావుల కుటుంబంలో మంగళూరులో జన్మించి, సివిల్ సర్వీసెస్, న్యాయ శాస్త్ర పారంగ తునిగా పేరెన్నిక గని, బ్రిటిష్ ఇండియా లో న్యాయ మూర్తిగా పనిచేసి, అపార అనుభవం గడించి, 1947లో బర్మా, 1950లో భారతదేశం రాజ్యాంగాలను రూపొందిం చడంలో ప్రధాన పాత్ర పోషించారు. నరసింహా రావు (26 ఫిబ్రవరి 1887 - 30 నవంబర్ 1953) 1950 నుండి 1952 వరకు ఐక్యరాజ్య సమితి భద్రతా మండలికి అధ్యక్షునిగా ఉన్నారు. ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి (1950%-52) లో భారత ప్రతినిధిగా, అధ్యక్షుడిగా పనిచేశారు. కొంతకాలం (1944-45) జమ్మూ కాశ్మీర్ రాష్ట్ర మంత్రిగా పనిచేశారు. ఫిబ్రవరి 1952 నుండి మరణించే వరకు, హేగ్‌లోని అంతర్జాతీయ న్యాయస్థాన న్యాయ మూర్తిగా పనిచేశారు. తూర్పు బెంగాల్ లోని అనేక జిల్లాల్లో న్యాయమూర్తిగా పనిచేశారు. 1925 లో, అస్సాం ప్రభుత్వం ప్రావిన్షియల్ కౌన్సిల్ కార్యదర్శిగా సుమారు ఎనిమిది సంవత్సరాలు ఈ పదవిలో పనిచేశారు. ఈ విధులతో పాటు, సైమన్ కమిషన్‌కు ఆర్థిక సహాయం కోసం మెమోరాండంను రూపొందించడం విషయంలో అస్సాం ప్రభుత్వానికి సహకరించారు. వాటర్స్ కమిషన్ అధ్యక్షుడిగా పనిచేశారు. కలకత్తా హైకోర్టులో న్యాయమూర్తిగా పనిచేశారు. జమ్మూ కాశ్మీర్ రాచరిక ప్రధాన మంత్రిగా ఉంటూ,1945 లో అప్పటి కాశ్మీర్ మహారాజాతో విభేదాలను అనుసరించి ఆయన ఈ పదవికి రాజీనామా చేశారు. సంస్కరణల కార్యాలయంలో ఉండటానికి మరియు రాజ్యాంగ మరియు సమాఖ్య సమస్యలపై పనిచేయడానికి ఇష్టపడగా, గవర్నర్ జనరల్ కార్యాలయంలో కార్యదర్శిగా నియమించబడ్డారు. రాజ్యాంగ సంస్కరణలపై పనిచేశారు. రావు 1946 లో రాజ్యాంగ అసెంబ్లీకి రాజ్యాంగ సలహాదారుగా నియుక్తులు అయినారు. రాజ్యాంగ ముసాయిదా రాజ్యాంగంపై చర్చలో నిమ గ్నమై ఉండగా, హైదరాబాద్ నిజాం, భారత ప్రభుత్వాల మధ్య జరిగిన వివాదంలో ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి జోక్యం చేసుకో గలదా అనే ప్రశ్నపై సంక్షిప్త సమాచారం సిద్ధం చేయడానికి రావు పనిచేశారు.1946 లో భారత రాజ్యాంగాన్ని రూపొందిం చడంలో రాజ్యాంగ సభకు రాజ్యాంగ సలహా దారుగా బిఎన్ రావు నియ మించ బడ్డారు. ఫిబ్రవరి 1948 లో దాని ప్రారంభ ముసాయి దాను సిద్ధం చేశారు. ఇట్టి ముసాయిదాను 26 నవంబర్ 1949 న భారత రాజ్యాంగ సభ చర్చించింది, సవరించింది మరియు చివరకు స్వీకరించింది. భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో తన పరిశోధనలో భాగంగా, 1946 లో, ఆయన యుఎస్, కెనడా, ఐర్లాండ్ మరియు యునైటెడ్ కింగ్‌డమ్‌లలో పర్యటించారు, అక్కడ రాజ్యాంగ చట్టంపై న్యాయ మూర్తులు, పండితులు, అధికారులతో వ్యక్తిగత సంప్రదింపులు జరిపారు. ఇతరులలో, అమెరికన్ సుప్రీంకోర్టు జస్టిస్ ఫెలిక్స్ ఫ్రాంక్‌ఫర్టర్‌ను కలిశారు. రాజ్యాంగ సలహాదారుగా అయన తయారు చేసిన ముసాయిదా అక్టోబర్ 1947లో సమర్పించ బడింది. ఇతర దేశాల రాజ్యాంగాలప్కై తనకు గల విస్తృత పరిజ్ఞానంతో, అలాగే మన దేశంలోని పరిస్థితులప్కై తనకు గల అపార అధికార నైపుణ్యం తో పాటు తన స్వంత పరిపాలనా అనుభవము రంగరించి తన బాధ్యతను సక్రమంగా నెర వేర్చారు రావు. ఈ ముసాయి దాతో పాటు, రాజ్యాంగ అసెంబ్లీ ఏర్పాటు చేసిన వివిధ ఇతర కమిటీలు ప్రతిపాదించినవి పరిగణనలోకి తీసుకోబడ్డాయి. బిఆర్ అంబేద్కర్ అధ్యక్షతన 1947 ఆగస్టు 29 న ముసాయిదా కమిటీని ఏర్పాటు చేసిన రాజ్యాంగ అసెంబ్లీ తీర్మానం, "రాజ్యాంగ సలహాదారుగా రావు తయారు చేసిన రాజ్యాంగం ముసాయిదాను పరిశీలించడానికి, అప్పటికే అసెంబ్లీలో తీసుకున్న నిర్ణయాలను అమలులోకి తెచ్చేందుకు, దానికి సంబంధించిన అన్ని విషయాలను చేర్చడానికి లేదా మార్చుటకు చర్యలు చేపట్టడం జరిగింది. ముసాయిదా కమిటీ మొదటి ముసాయిదాను 1948 ఫిబ్రవరిలో ప్రచురించింది. ముసాయిదాపై చర్చించడానికి, సవరణలను ప్రతిపాదించ డానికి భారత ప్రజలకు ఎనిమిది నెలల సమయం ఇవ్వ బడింది. ప్రజల వ్యాఖ్యలు, విమర్శలు మరియు సలహాల వెలుగులో, బిఆర్ అంబేద్కర్ 4 నవంబర్ 1948 న (మొదటి పఠనం) తర్వాత రెండవ పఠనం నిబంధన పరిశీలనకు ఒక సంవత్సరం పట్టింది. మూడు చిత్తుప్రతులు మరియు మూడు రీడింగుల తరువాత, రాజ్యాంగం 26 నవంబర్ 1949 న ఆమోదించినట్లు ప్రకటించ బడింది. ఇక బి.ఎన్. రావే స్వయంగా రాజ్యాంగపు మొదటి విడతగా 243 ఆర్టికల్స్ (వర్గాలు) వ్రాసి రాజ్యాంగ రచనా కమిటీకి అందజేశారు. ఆ కమిటీ సభ్యులు కలసి రావు ప్రాథమికంగా రూపొందించిన 243 ఆర్టికల్స్ ను 315 గా రూపొందించారు. చివరకు 2473 సవరణల తరువాత ప్రస్తుత రాజ్యాంగం యొక్క చివరి రూపం మొత్తం 395 నిబంధనలతో సంతరించుకుని తుది రూపు దాల్చింది. రాజ్యాంగ సలహాదారుగా బి.ఎన్.రావు తయారు చేసిన అసలు ప్రతి (ఒరిజినల్ డ్రాఫ్టింగ్) ఆధారం గానే రాజ్యాంగ రచనా కమిటీ రాజ్యాంగాన్ని తయారు చేసిందని, మార్పులు, చేర్పులు, సవరణలతో రెండవ పఠన దశలో అసెంబ్లీచే ఆమోదింప బడిందని స్పష్టం అవుతున్నది.

# ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి
# స్టేషన్‌ను పరిశీలించిన ఎస్పీ డి.జానకి




**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్:** మహబూబ్‌నగర్ జిల్లా మహమ్మదాబాద్ పోలీస్ స్టేషన్‌లో విధుల నిర్వహణ, ఫిర్యాదుల స్వీకరణ, కేసుల ప్రాసెస్‌పై జిల్లా అధికారి డి. జానకి మంగళవారం ఆకస్మికంగా పరిశీలించారు. స్టేషన్‌లోని ప్రతి విభాగాన్ని సందర్శిస్తూ సిబ్బందితో మాట్లాడి, వారి బాధ్యతలు, పహారా విధులు, ప్రజలతో వ్యవహరించే విధానంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్టేషన్‌కు వచ్చే దరఖాస్తుదారులను మర్యాదపూర్వకంగా ఆదరించి, సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం అత్యంత ముఖ్యమని ఆమె సూచించారు. రిజిస్టర్ ఫైల్స్‌ను సమయానుకూలంగా అప్‌డేట్ చేయడం, రిసెప్షన్‌లో దరఖాస్తుల నమోదు, అవసరమైన చోట వెంటనే కేసులు నమోదు చేయడం, అనంతరం సీసీటీఎన్ఎస్‌లో ఆలస్యం లేకుండా అప్‌లోడ్ చేయడం తప్పనిసరి అని స్పష్టం చేశారు. ప్రజలకు ఇబ్బంది రాకుండా పారదర్శకంగా పనిచేయడం పోలీసుల ప్రధాన బాధ్యత అని ఆమె పేర్కొన్నారు. స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో శాంతిభద్రతల నిర్వహణకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసి అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, రూరల్ సీఐ గాంధీ నాయక్, ఎస్సై శేఖర్ రెడ్డి స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లు కల్పించడంలో మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**బి సి సంఘం జిల్లా నాయకుడు మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పిస్తామని ప్రభుత్వం మోసం చేసిందని మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య అన్నారు. తీరా కొండనాలుకకు మందేసి, ఉన్న నాలుకను ఊడగొట్టిన చందంగా బీసీ రిజర్వేషన్ల పరిస్థితి ఉందని అన్నారు. కల్వకుర్తిలో మంగళవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీలు ఇచ్చిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలను నిట్టనిలవున మోసం చేశాయని మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య దుయ్యబట్టారు. జీవో నెంబర్ 9 ద్వారా బీసీలను ఆశల పల్లకిలో ఊరేగించి, జీవో నెంబర్ 46 ద్వార బీసీలను నట్టేట ముంచడంతో పాటు అసలు రిజర్వేషన్ కు ఎసరు వచ్చిందన్నారు. 2024 జనాభా లెక్కల ప్రకారం, గత ప్రభుత్వం మాదిరిగానే రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పిన ప్రభుత్వం ప్రభుత్వం 23 శాతం బిసీలకు, 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్సీలకు 15 శా తం, ఎస్టీలకు 12 శాతం, మిగిలిన శాతం మహిళ, జనరల్ కు కేటాయించడం జరిగిందని చెప్పారు. నాగర్ కర్నూల్ జిల్లాలో 460 గ్రామ పంచాయతీలు ఉండగా, 133 ఎస్టీలకు, 86 ఎస్సీలకు, బీసీలకు 61, జనరల్ కు 181 స్థానాలు కేటాయించడం జరిగిందన్నారు. సగ భాగం ఉన్న బీసీలకు నాగర్ కర్నూల్లో 61 సర్పంచ్ స్థానాలు కల్పించడం ఏంటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే కల్వకుర్తి నియోజకవర్గంలో 158 సర్పంచ్ స్థానాలకు గాను బీసీలకు 20 స్థానాలు కల్పించడం విడ్డూరంగా ఉందన్నారు. 42 శాతం రిజర్వేషన్లు తుంగలో తొక్కి, పాత రిజర్వేషన్ 23 శాతం అని చెప్పి ఇవ్వకుండ, 13 శాతానికి కుదించడం ఏంటని ఆయన ప్రశ్నించారు. జనాభాలో సగభాగమైన బీసీలను ఆ నగదొక్కే కుట్ర నడుస్తుందని, ఇందుకు నిదర్శణం ఈ రిజర్వేషన్లు అని ఆయన అన్నారు. డెడికేషన్ కమిషన్ ప్రకారం రిజర్వేషన్లు కల్పించామని చెపుతున్న ప్రభుత్వం ఈ రిజర్వేషన్లపై ఉన్న అనుమానాన్ని నివృత్తి చేయాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. అనంతరం ఆయన ప్రభుత్వానికి పలు ప్రశ్నలను సందించారు. 42 శాతం బీసీ లకు రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చిన మ్యానిపేస్టోను ఎందుకు అమలు పర్చలేదని, చట్ట బద్ధత కల్పించ కుండ జీవో నెంబర్ 9 ఎందుకు తీసుకొచ్చిరని, అఖిల పక్షాన్ని ఢిల్లీకి ఎందుకు తీసుకెళ్లాలేదని, పార్లమెంట్లో 42 శాతం బీసీబిల్లు అమలుపై ఎందుకు చర్చించలేదని, రాజ్యాంగం సవరించి, 9 షెడ్యూల్లో బీసీ బిల్లును ఎం దుకు చేర్చలేదని, లోక్సస భలో ప్రయివేట్ మెంబర్ బిల్లు ఎందుకు ప్రవేశపెట్టలేదని ఆయన పలు ప్రశ్నలను ప్రభుత్వాలకు సందించారు. బీసీల పట్ల ప్రభుత్వాలు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహారిస్తున్నాయని, ఇందుకు నిదర్శణం బీసీ నాయకత్వం ప్రభుత్వాలు ఇచ్చిన పదువులు తీసుకొని కాలయాపన చేస్తూ, బీసీలను మోసం చేస్తున్నాయని ఎముక జంగయ్య ధ్వజమెత్తారు. ఇలాగే ఉంటే భవిష్యత్లో బీసీల బ్రతుకు అంధకారమైవుతోందని, ఈ విషయాన్ని బీసీ మేధావులు ,నాయకులు, బీసీలు గుర్తించాలన్నారు.

## ఇందిరా గాంధీ శక్తి గా ప్రతి మహిళ ఎదగాలి

**మహిళలకు చీరలు పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండల పరిధిలోని గట్టు ఇప్పలపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి ప్రారంభించి మహిళలకు చీరలు అందజేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ప్రతి మహిళ ఇందిరా గాంధీ శక్తి లా ఎదగాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మిన్నాల డేవిడ్,మండల మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి,మాజీ సర్పంచ్ జంగమ్మ మైసయ్య,మాజీ ఉప సర్పంచ్ చంద్రమౌళి,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఇంద్ర కంటి శివ కుమార్ గౌడ్,మండల మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఏదుల శంకర్,దేశముని రాములు, మట్ట అంజయ్య, ఏదుల మచ్చేందర్, చంద్రయ్య, రాచర్లపల్లి మల్లేష్, నవీన్ గౌడ్,పవన్ వాల్మీకి, సాయిలు, కృష్ణయ్య, నాగయ్య సాయి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 28న ఉద్యోగ మేళా



**అగ్నిధార పెద్దపల్లి** జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కల్పించాలనే లక్ష్యంతో యాదవ చారిటబుల్ ట్రస్ట్ 9వ వార్షికోత్సవం సందర్భంగా ఈ నెల 28న పెద్దపల్లిలో మెగా ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు మారం తిరుపతి యాదవ్ తెలిపారు. మంగళవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ట్రస్ట్ సభ్యులతో కలిసి ఉద్యోగ మేళాకు సంబంధించిన పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తిరుపతి యాదవ్ మాట్లాడుతూ సుమారు1000 మంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో దాదాపు18 కంపెనీలు ఈ మేళాలో పాల్గొంటాయని వివరించారు. పెద్దపల్లి శాంతినగర్‌లోని సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం భవన ఆవరణంలో ఉదయం 10 గంటల నుండి ఉద్యోగ నియామకాలకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించనున్నారని తెలిపారు. జాబ్ మేళాను జిల్లాలోని అన్ని వర్గాల నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ట్రస్ట్ నాయకులు బత్తిని లక్ష్మణ్ యాదవ్, మల్లెత్తుల నాగరాజు యాదవ్, తమ్మడ బోయిన ఓదెలు యాదవ్, సభ్యులు ఎలుక కొమరయ్య, తువ్వ సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సంఘం ఆధ్వర్యంలో మహిళలకు ప్రభుత్వం అందించిన చీరల పంపిణీ



**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతిలాల్ నాయక్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ మండలం చౌదర్ పల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సంఘం ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళా సంఘ సభ్యులకు దిశ కమిటీ మెంబర్ మండల పార్టీ అధ్యక్షుడు మోతిలాల్ నాయక్ చీరల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సాధికారతే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళలకు ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుంది. అందులో భాగంగానే మహిళలకు పెట్రోల్ బంకులు అద్దె బస్సుల నిర్వహణ,మహిళా క్యాంటీన్లు, మహిళ మార్కెటింగ్ బజార్లు, వడ్డీలేని రుణాలు, ఉచితంగా వ్యవసాయ విత్తనాల పంపిణీ, చిరు జీవనోపాధి వ్యాపారాలకు చేయూత వంటి వివిధ కార్యక్రమాలు మహిళలకే అందించడం జరుగుతున్నది కోటి మంది మహిళలు కోటీశ్వరులు అనే లక్ష్యంగా అనేక కార్యక్రమాలను చేపట్టడం జరుగుతున్నది. కాబట్టి సభ్యులందరూ ప్రభుత్వ పథకాలను వినియోగించుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి మీరంతా అండగా ఉండాలని అదేవిదంగా సంఘాలలో లేని మహిళలందరూ సంఘంలో చేరాలని 18 సం లు నిండిన ప్రతి మహిళకు ప్రభుత్వం చీర అందిస్తుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిసి విమలవిఓఏ చంద్రశేఖర్ గ్రామ సంఘం ఓబీలు జ్యోతి అంజమ్మ మణెమ్మ నాయకులు వెంకటయ్య కొండల్ జగన్ మల్లయ్య శ్రీశైలం రమేష్ గౌడ్ గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు

## రాజు కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ తరుపున అన్ని విధాలుగా అండగా ఉంటాం

**వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** ఊర్కొండ మండలంలోని రేవల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త వీరమళ్ళ రాజు అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి మృతుడి కుటుంబానికి సానుభూతి తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ తరుపున అన్ని విధాలుగా అండగా ఉంటాం అని పార్టీ నాయకుల ద్వారా 5000 అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు అయ్యుబ్ పాష మరియు ఊర్కొండపేట దేవస్థానం కమిటీ డైరెక్టర్ వెంకటయ్య, పి ఎ సి ఎస్ డైరెక్టర్ ఫరీద్ మరియు కాంగ్రెస్ నాయకులు రొడ్డ బంగారు, మహ్మద్ ఖాజా, నీలయ్య,ఖలీల్ అహ్మద్, బాలయ్య,శేఖర్,రొడ్డ బాలమైసయ్య,కర్రోళ్ల పెంటయ్య, దూల్ల రాములు,చర్లపల్లి బాలయ్య,శాంతయ్య, చిన్నయ్య,లింగమయ్య,కర్రోళ్ల గోపి,కృష్ణయ్య,వెంకటయ్య,గాడిల కృష్ణయ్య,ఆమేర్, రసూల్ తదితరులు పాల్గొన్నారు

## నూతన ఎస్ ఐ ఎంపీడీఓలకు సన్మానం



**అగ్నిధార న్యూస్ చిన్నంబావి మండలం.** చిన్నంబావి మండల బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య ఆధ్వర్యంలో చిన్నంబావి మండలానికి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నాగరాజుకు ఎంపీడీవో సుర్ణ ఆదర్శ్ గౌడ్ కు మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో ఘన సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమంలో నాగర్ కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి జగ్గారి శ్రీధర్ రెడ్డి, చిన్నంబావి మండల ప్రధాన కార్యదర్శి సంపత్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు కత్తి జానీ, మండల నాయకులు గోపి నాయుడు, మేకల చెన్నయ్య యాదవ్, జింకల కిరణ్ కుమార్, శివశంకర్, డిఎన్ రాము, వెంకటయ్య, విష్ణు, వివిధ గ్రామాల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్దాల కళ నెరవేరే వేళ

**-నంచర్ల-జూలపల్లి రహదారికి 700 లక్షల నిధులు మంజూరు**



**అగ్నిధార న్యూస్ మహమ్మ దాబాద్/ గండీడ్:** మహమ్మదాబాద్ మండలంలోని నంచర్ల ఎక్స్‌రోడ్ జూలపల్లి కోల్‌బాయి తాండా రహదారి అభివృద్ధికి ప్రభుత్వం ఏడుకోట్లు రూపాయల నిధులను మంజూరు చేసింది. దశాబ్దాలుగా పాడుబడిన ఈ రహదారి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగించడంతో గ్రామస్థులు పలుమార్లు ధర్నాలు, రాస్తారోకోలు చేసినా ఫలితం లేక నిరాశ నెలకొంది. ఈ నేపథ్యంలో పరిగి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్‌రెడ్డి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో నిధుల మంజూరు సాధ్యమైంది. ఈ నిర్ణయంతో ప్రజల్లో హర్షం నెలకొంది. త్వరలో రహదారి పనులు ప్రారంభమయ్యే అవకాశం ఉంది. గ్రామాల మధ్య రవాణా సులభతరం కావడంతో విద్య, వైద్యం, వ్యవసాయం రంగాలకు పెద్దగా కలసివచ్చే అవకాశమున్నదని స్థానికులు తెలిపారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేఎం. నారాయణ మాట్లాడుతూ “జూలపల్లి, కోల్‌బాయి తాండా ప్రజల ఎన్నేళ్ల వేచిక నేడు నెరవేరింది. ఈ మంజూరు కోసం కృషి చేసిన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కి ప్రజల తరఫున ధన్యవాదాలు” అన్నారు. గ్రామ ప్రజలు రహదారి పనులను వేగంగా పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని కోరుతున్నారు.

## కాజీపేట- బలార్షా మార్గంలో 22 రోజుల పాటు రైళ్ల రద్దు



**అగ్నిధార గోదావరిఖని టౌన్ నవంబర్:25** కాజీపేట-బలార్షా మార్గంలో 22 రోజుల పాటు రైళ్ల రద్దు రైల్వేశాఖ సికింద్రాబాద్ రైల్వే డివిజన్ పరిధిలోని కాజీపేట రైల్వే జంక్షన్ బలార్షా సెక్షన్లో 2026 జనవరి 24 నుంచి ఫిబ్రవరి 14 వరకు 22 రోజుల పాటు అన్ని ప్రయాణికుల రైళ్లను రద్దు చేసి, దారి మళ్లించి నడపనున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. పలు సుదూర ప్రాంతాల రైళ్లను ప్రత్యామ్నాయ మార్గాల్లో నడపనున్నారు. ప్రయాణికులు ఈ వివరాలను గమనించాలని అధికారులు కోరారు.

## కొనసాగుతున్న బడి బయట పిల్లల సర్వే...



**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి** పెద్దపల్లి పట్టణంలోని అన్ని ప్రాంతాలలో బడి బయట పిల్లల సర్వే నిర్వహిస్తున్నట్లు పెద్దపల్లి క్లస్టర్ సి ఆర్ పి బాలసాని వెంకటేశం తెలిపారు. బడి మధ్యలో మానేసిన పిల్లలతో పాటు వివిధ కారణాలతో పాఠశాలకు వెళ్లకుండా ఇంటి వద్ద ఉంటున్న విద్యార్థులను గుర్తించి వారి తల్లిదండ్రుల తో మాట్లాడి తిరిగి పాఠశాలకు వెళ్లేలా ప్రోత్సహిస్తున్నట్లు పేర్కొన్నారు. పెద్దపల్లి లోని రంగంపల్లి రోడ్ లో జరిగిన సర్వేలో వెంకటేశం తో పాటు హన్మంతుని పేట క్లస్టర్ సిఆర్పి ఈ. శ్రీనివాస్ పాల్గొన్నారు

## ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ

**బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కడ్తాల్ మండల రావిచేడ్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల 200మంది విద్యార్థులకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మంగళవారం క్రీడా దుస్తులను ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్, మాజీ జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలకు చేరాలని కోరారు. విద్యార్థి, విద్యార్థినులకు క్రీడా దుస్తులు అందజేయడమే కాకుండా పాఠశాలకు కావాల్సిన సౌకర్యాల కల్పనలో తమ సహాయ సహకారాలు అందజేయనున్నట్లు తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు బొప్పిడి గోపాల్, యాదయ్య, వసంత, రంగయ్య, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు రమేష్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు బాలకృష్ణ, లింగం, బీరప్ప, రవికుమార్, రాజు, కృష్ణయ్య యాదవ్, మల్లేష్ యాదవ్, గోపాల్ రెడ్డి, రవికుమార్, శేఖర్, సాయికుమార్, మొబీన్, తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ స్వాముల ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, దశరథ్ నాయక్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కడ్తాల్ మండలంలోని మైసిగండి గ్రామంలో మద్దిమడుగు జయరాం స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన హనుమాన్ ఇరుముడి కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, ఎల్ హెచ్ పి హెచ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీరామచంద్రుడికి నమ్మిన బంటు హనుమాన్ అని ఆయన మాల ధరించి భక్తి భావాన్ని చాటుకోవాలని తెలిపారు. హనుమంతుడికి శ్రీరాముడు తప్ప వేరే ధ్యాస లేదని అలాగే హనుమాన్ మాల వేసిన వాళ్లకు భక్తి భావం తప్ప వేరే ధ్యాసం ఉండకూడదని తెలిపారు. మండలం తో పాటు ప్రతినిత్యం భక్తి భావంలో మునిగి తేలాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ వీరయ్య మాజీ ఎంపిటిసి మంజుల చంద్రమౌళి మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ నాయకులు కృష్ణయ్య శ్రీనివాస్ రాజా గోపాల్ కళ్యాణ్ అయ్యప్ప స్వాములు ఆంజనేయ స్వాములు నాయకులు పాల్గొన్నారు

## లింగ నిర్ధారణ చట్ట వ్యతిరేకం



**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి** మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో పి.సి.పి.యన్.డి.టి. అడ్వైజరి కమిటి సమావేశం డా. వి. వాణిశ్రీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి అధ్యక్షతన నిర్వహించారు.

**ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ.**

జిల్లాలో 32 స్కానింగ్ కేంద్రాలు రిజిస్ట్రేషన్ అయినవి ఉన్నాయి అన్నారు. వీటిలో ప్రతి నెల 8 నుండి10 కేంద్రాలను తనిఖీ చేస్తూ, అన్నీ కేంద్రాలు తనిఖీ అయ్యేలా చూస్తున్నాము అని అన్నారు. గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టం -1994 (పి. సి. పి. ఎన్.డి.టి.) ప్రకారం పుట్ట బోయే బిడ్డ అడ, మగ అని చెప్పడం నేరం. లింగ నిర్ధారణ చేసిన వారికి, చేయుమని అడిగిన వారికి మూడు సంవత్సరాల జైలు శిక్ష రూ.10,000/-ల జరిమానా విదించడం జరుగుతుందని అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టంను పకడ్బందిగా అమలు చేయుచున్నాము అన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో గర్భిణులకు చేసే స్కానింగ్ వివరాలను కూడా ఫారం ఎఫ్ నింపడం ద్వారా వారి వివరాలను పొందుపరిచాలని కమిటీ సభ్యులు అన్నారు. ఈ సమావేశంలో డా.రవీందర్, పిల్లల వైద్య నిపుణులు, డా. స్రవంతి గైనకాలజిస్ట్, శ్రీ కె. రాజగోపాల్, రెడ్ క్రాస్ సోసైటి, అద్యక్షులు, స్నేహ శ్రీపతి, జిల్లా సమైక్య అధ్యక్షురాలు, జగన్ డి. పి.ఆర్.ఓ., ఎస్.వెంకటేశ్వర్లు జిల్లా మాస్ మీడియా ఉప అధికారి పాల్గోన్నారు.

## గ్రామ సంఘం ఆధ్వర్యంలో మహిళలకు ఇందిరా చీరల పంపిణీ




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సంఘం ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళా సంఘ సభ్యులకు పంచాయతీ కార్యదర్శి రమేష్ ఆధ్వర్యంలో చీరల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సాధికారతే లక్ష్యంగా 18 సం లు నిండిన ప్రతి మహిళకు ప్రభుత్వం చీర అందిస్తుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్,మార్చాల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు యువజన కాంగ్రెస్ మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# గోదావరిఖని సబ్‌డివిజన్ లో పెద్దపల్లి డీసీపీ పర్యటన

### - ప్రజాభద్రత, పోలీస్ స్టేషన్ కార్యకలాపాలపై ప్రత్యేక పరిశీలన



**అగ్నిధార గోదావరిఖని టౌన్ నవంబర్: 25** నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పెద్దపల్లి జోన్ డీసీపీ భూక్యా రామ్ రెడ్డి గోదావరిఖని ఏసిపి ఎం రమేష్ తో కలిసి గోదావరిఖని సబ్‌డివిజన్ పరిధిలోని గోదావరిఖని 2 టౌన్, కమాన్ పూర్, రామగిరి, మంథని, మంథని ముత్తారం పోలీస్ స్టేషన్‌లను ఈరోజు సుడిగాలి పర్యటనలో సందర్శించారు. స్టేషన్‌లలో నమోదైన కేసుల వివరాలు, సమస్యలు, ప్రజల జీవన విధానం, ముఖ్యమైన ప్రాంతాలు, సంస్థలు, ప్రాజెక్ట్ లు, చట్ట వ్యతిరేకమైన కార్యకలపాలు, సిబ్బంది పనితీరు, ప్రజలతో పోలీసుల వ్యవహార శైలి వంటి అంశాలను వివరంగా అధికారులతో సమీక్షించారు.

**ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ..**

ప్రజల భద్రత, శాంతి భద్రత నిర్వహణ, నేరాల నియంత్రణ చర్యలు, స్టేషన్ పరిధిలోని సమస్యలు, పెండింగ్ కేసులు, లా అండ్ ఆర్డర్ అంశాలపై మాట్లాడారు. అలాగే పోలీస్ స్టేషన్ పరిసరాలు, రికార్డు నిర్వహణ, రిసెప్షన్ విధులు, పెట్రోలింగ్, బ్లూ క్లోట్స్ సిబ్బంది విధులు, డయాల్ 100 కాల్ స్పందన పై సిబ్బంది తో మాట్లాడారు. సీసీ కెమెరాల పనితీరు, తదితర అంశాలను పరిశీలించి అవసరమైన సూచనలు ఇచ్చారు.. ప్రజాభద్రత కోసం ఎల్లప్పుడూ ప్రజల మధ్యలో ఉంటూ సమస్యలు తెలుసుకొని చట్టపరదిలో పరిష్కరిస్తూ ముందుండి క్షేత్ర స్థాయిలో సేవలందించాలని తెలిపారు.డీసీపీ వెంట గోదావరిఖని టూ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావు, మంథని సిఐ రాజు, ఎస్ ఐ లు ఉన్నారు.

# గ్యాస్ సిలిండర్ కస్టమర్ నియమాలు మారాయి

**అగ్నిధార గోదావరిఖని టౌన్ నవంబర్ :25** గ్యాస్ సిలిండర్ పొందే విధానం మారింది.ప్రతి కస్టమర్ తప్పనిసరిగా ఈ కొత్త ప్రక్రియను పాటించాలి, లేదంటే సమస్యలు తప్పవు.. గ్యాస్ సిలిండర్ రీఫిల్లింగ్ కోసం ఇప్పుడు ఆధార్ ఆధారిత ఈ-కేవైసీ మరియు ఓటీపీ వ్యవస్థను కఠినంగా అమలు చేస్తున్నారు. ఆయిల్ కంపెనీలు అన్ని గ్యాస్ ఏజెన్సీలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశాయి మరియు ప్రతి కస్టమర్‌కు ఈ-కేవైసీ తప్పనిసరి చేశారు.సిలిండర్ పొందే సమయంలో వినియోగదారుడు డెలివరీ మ్యాన్‌కు వన్ టైమ్ పాస్‌వర్డ్ ఇవ్వడం కూడా అవసరం. కస్టమర్ ఇవ్వకపోతే, అతనికి సిలిండర్ ఇవ్వబడదని స్పష్టమైన ఆదేశాలు జారీ అయ్యాయి. ఆహార శాఖ సమాచారం ప్రకారం, గత 1.5 సంవత్సరాల నుండి కస్టమర్లను ఈ-కేవైసీ అప్‌డేట్ చేసుకోమని నిరంతరం కోరుతున్నా, ఆశించిన ఫలితం రాలేదు. ఇప్పటివరకు కేవలం 60 నుండి 65% వినియోగదారులు మాత్రమే ఈ-కేవైసీ పూర్తి చేశారు. దీని కారణంగా సిలిండర్ రీఫిల్లింగ్ ప్రక్రియలో పూర్తి పారదర్శకత లేదు. అందుకే ఇప్పుడు ఈ నిబంధనను కఠినంగా అమలు చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. ఓటీపీ ఆధారిత డెలివరీ వ్యవస్థ ప్రారంభం కావడంతో భవిష్యత్తులో గ్యాస్ బ్లాక్ మార్కెటింగ్, నకిలీ బుకింగ్‌లు మరియు అక్రమాలను పెద్దఎత్తున అరికట్టవచ్చని భావిస్తున్నారు. అందుకే ఈ ప్రక్రియను తప్పనిసరి చేశారు.

**గ్యాస్ పంపిణీదారులందరికీ విజ్ఞప్తి..**

గ్యాస్ పంపిణీదారులు (డిస్ట్రిబ్యూటర్లు) వినియోగదారులందరికీ వీలైనంత త్వరగా తమ ఈ-కేవైసీని అప్‌డేట్ చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, గ్యాస్ సిలిండర్ పొందే సమయంలో డెలివరీ మ్యాన్‌కు ఓటీపీ ఇవ్వడం తప్పనిసరి. ఈ ఓటీపీ సిలిండర్ బుకింగ్ సమయంలోనే వినియోగదారుడి రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు పంపబడుతుంది. ఓటీపీ అందుబాటులో లేకపోతే, పంపిణీ ప్రక్రియలో అంతరాయం కలగవచ్చు.జిల్లా ఆహార అధికారి కౌశల్ కిషోర్ సాహు మాట్లాడుతూ, “అన్ని గ్యాస్ కస్టమర్ల కోసం ఈ-కేవైసీ మరియు ఓటీపీ ఆధారిత డెలివరీ వ్యవస్థను తప్పనిసరి చేస్తున్నాము. కేవైసీ అప్‌డేట్ చేయని వినియోగదారులు వీలైనంత త్వరగా తమ సంబంధిత గ్యాస్ ఏజెన్సీ వద్దకు వెళ్లి ప్రక్రియను పూర్తి చేయాలి, తద్వారా సిలిండర్ రీఫిల్లింగ్‌లో ఎలాంటి ఇబ్బంది తలెత్తదు.” కొత్త నిబంధనల వల్ల గ్యాస్ పంపిణీ ప్రక్రియ మరింత సురక్షితంగా, పారదర్శకంగా మరియు నియంత్రణలో ఉండటానికి సహాయపడుతుందని తెలిపారు.దీని వలన రాబోయే కాలంలో గ్యాస్ సిలిండర్ పొందేటప్పుడు కస్టమర్ల గుర్తింపు ధృవీకరణ మరింత కఠినంగా ఉంటుంది. కస్టమర్‌లు ఈ-కేవైసీ మరియు ఓటీపీ వ్యవస్థను పాటిస్తే, సిలిండర్ పొందడంలో ఎలాంటి ఇబ్బంది ఉండదు. కొత్త నిబంధనలు అమలులోకి రావడంతో గ్యాస్ పంపిణీ వ్యవస్థలో పెద్దఎత్తున మెరుగుదల వస్తుందని ఆశిస్తున్నారు




# మహిళలని కోటీశ్వరులు చేయడమే తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వ లక్ష్యం

### ఇది ప్రజా ప్రభుత్వం మహిళల, రైతుల పక్షపాతి

### శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి





**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** ఆమనగల్ పట్టణం లోని లక్ష్మి గార్డెన్స్ లో జరిగిన స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నా కల్వకుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డికల్వకుర్తి నియోజక వర్గం లోని 4 మండలాలకు సంబంధించి 2,35,72,000 రూపాయల చెక్కును మహిళా గ్రూప్ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి నిదర్శనంగా మరోసారి రాష్ట్రంలోని మూడు లక్షల 50 వేల స్వయం సహాయక మహిళా సంఘాలకు కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం అందించనున్నది. ఇందుకుగాను మంగళవారం ఒకేరోజు రాష్ట్రవ్యాప్తంగావడ్డీ లేని రుణాలను మూడో విడత అందించేందుకు శ్రీకారం చుట్టింది. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండుసార్లు వడ్డీ లేని రుణాలను ఇచ్చిన విషయం తెలిసిందే. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మహిళలను కోటీశ్వరులుగా చేస్తామని, వారి కాళ్ళ మీద వారిని నిలబడేలా తీర్చిదిద్ది కుటుంబాలను అభివృద్ధి చేసేందుకు, తద్వారా మహిళలు ఆర్థికంగా ఎదిగి స్వయం సమృద్ధి సాధించేందుకు చర్యలు తీసుకుంటామన్న ప్రజా ప్రభుత్వ హామీ మేరకు మహిళలకు అన్ని రంగాలలో అవకాశాలు కల్పిస్తున్నది. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు, ఉచిత కరెంటు, 500 రూపాయలకు గ్యాస్,ఇందిరమ్మ ఇల్లు, వడ్డీ లేని ఋణం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పథకాలు అందుతున్నాయి అని తెలిపారు.ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ మహిళా సంఘాల కు పాఠశాల విద్యార్థుల యూనిఫామ్స్ కుట్టే పనిని, అమ్మ ఆదర్శ పాఠశాల పనులను అప్పగించింది. బ్యాంకు లింకేజీ ద్వారా రుణాలను కల్పించడం, ఇటీవల కాలంలో పెట్రోల్ బంకుల నిర్వహణను కూడా మహిళలకు అప్పగించింది. అంతేకాక ప్రతి జిల్లా కేంద్రంలో ఎంపిక చేసిన ప్రాంతాలలో మహిళా శక్తి క్యాంటీన్లను ఏర్పాటు చేయడమే కాకుండా, వికలాంగులు, జెండర్ సమస్యల కోసం సామాజిక కార్యక్రమాల నిర్వహణను, గ్రామ సంఘాలకు, మండల సమాఖ్యలకు భవనాల నిర్మాణం వంటి అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం కల్పిస్తున్నది అని తెలిపారు..ఇందులో భాగంగానే ప్రతి సంవత్సరం మహిళలకు వడ్డీ లేని రుణాలను పెద్ద మొత్తంలో ఇస్తున్నారాని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ యాట గీత నరసింహ ఏఎంసీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి, కల్వకుర్తి నియోజకవర్గం 4 మండలాల తల కొండపల్లి, ఆమనగల్, మాడుగుల, కడ్తాల్, ఎమ్మార్వో లు, ఎంపిడిఓ లు, ఏం ఎస్ లు, ఏపీఎం లు, గ్రామ దీపిక లు, 4 మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు,జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నవజాత శిశువుల సంరక్షణపై సంకల్ప్ శిక్షణ తరగతులు



**జగిత్యాల :** మంగళవారం జిల్లాలోని ఆరోగ్య కార్యకర్తలకు ,ఆశా కార్యకర్తలకు స్థానిక గవర్నమెంట్ మెడికల్ కళాశాలలో మాతా శిశు సంరక్షణ, నవజాత శిశువుల సంరక్షణపై సంకల్ప్ శిక్షణ కార్యక్రమంలో భాగంగా శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా జిల్లా వైద్య అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, జనరల్ హాస్పిటల్ సూపర్నెంట్ డాక్టర్ ఎంజీ కృష్ణమూర్తి, గైనకాలజిస్ట్ హెచ్ ఓ డి డాక్టర్ అరుణ కుమారి, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ సాయి కిరణ్ పాల్గొని శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన రాష్ట్రంలో శిశు మరణాల రేటు వెయ్యి సజీవ జననాలకు 24 గా ఉందని దీనిని 10 లోపు తీసుకురావడానికి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. మాతృ సంరక్షణ చర్యల్లో భాగంగా స్త్రీలకు కౌమార దశ నుండి వారి యొక్క ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తద్వారా వారి వైవాహిక జీవితం అలాగే గర్భధారణ సమయంలో, ప్రసూతి సమయంలో ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ప్రజలలో ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు విస్తృతమైన అవగాహన ద్వారా వారి యొక్క ఆరోగ్యం పట్ల తీసుకునే ఆహారపు అలవాట్ల పట్ల మెలకువలు నేర్పించాలని సూచించారు. గర్భధారణ జరిగిన 12 వారాలలోపు తప్పకుండా రిజిస్ట్రేషన్ చేసి దనుర్వాతాన్ని రాకుండా నెల విరామంతో టెటనస్ డిఫ్తీరియా వన్ అండ్ టూ డోసులు ఇప్పించాలని తెలిపారు. రక్తహీనతను నివారించడానికి ఐరన్ అండ్ ఫోలిక్ యాసిడ్ మాత్రలను ఇప్పించాలని, ఆకుకూరలు కూరగాయలు ఎక్కువగా తీసుకోవాలని,క్రమం తప్పకుండా వైద్యాధికారులచే నిశితంగా పరీక్షింప చేయాలని సూచించారు. బర్త్ ప్లా న్ ముందుగా ప్రిపేర్ చేసుకున్నట్లుగా అన్ని సదుపాయాలు ఉన్న మాతా శిశు సంరక్షణ లాంటి కేంద్రాల్లోనే డెలివరీ అయ్యేవిధంగా తోడ్పాటు అందించాలని తెలిపారు. అనంతరం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వారికి శిక్షణ అందించారు. డెలివరీ అయిన తర్వాత నవజాత శిశువుల సంరక్షణ గురించి , తల్లి బిడ్డకు పాలు పట్టే విధానాల గురించి, కంగారు పిల్లలను సంరక్షించే విధానం గురించి (తల్లి శరీరానికి బిడ్డ శరీరం అతుక్కొని ఉండే విధంగా) విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఏ శ్రీనివాస్ ,మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి , డాక్టర్ అరుణకుమారి, డాక్టర్ స్వరూప గైనకాలజిస్ట్, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ సాయి కిరణ్, ఎన్ హెచ్ ఎం డిపిఓ రవీందర్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# సంజయ్ కి రాజకీయ పరిజ్ఞానం లేదు..

**ప్రజా సమస్యల పట్ల అవగాహన అసలే లేదు**

**రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు**



**కోరుట్ల :** కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కి రాజకీయ పరిజ్ఞానం లేదని... ప్రజా సమస్యల పట్ల అవగాహన అసలే లేదని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు.మంగళవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రియల్ ఎస్టేట్ వ్యాపారం ద్వారా తాను తన కుటుంబ అవసరాలు తీర్చుకోగలిగానని హైదరాబాదులో రియల్ ఎస్టేట్ అభివృద్ధి గురించి ప్రజలకు వివరించాలని అన్నారని కానీ కల్వకుంట్ల సంజయ్ కి అవగాహన లేక ఆవేశంతో రియల్ ఎస్టేట్ వ్యాపారి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కించపరుస్తున్నాడని రియల్ ఎస్టేట్ వ్యాపారం అనేది మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ లాగా దొంగ పాస్పోర్టులు సృష్టించి అక్రమంగా ప్రజలను విదేశాలకు పంపి మోసగించినట్లు కాదని అన్నారు ..స్థిరాస్తి వ్యాపారానికి చట్టబద్ధత ఉందని ఈ విషయంలో కూడా కనీస పరిజ్ఞానం లేకుండా కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ మాట్లాడడం శోచనీయమని అన్నారు.. కల్వకుంట సంజయ్ నిన్న మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో చంద్రబాబు నాయుడు ఎకరానికి 90 పైసల చొప్పున పరిశ్రమలకోసం ఇస్తున్నాడని వారికి పరిశ్రమలు అవసరమనికానీ తెలంగాణలో 6000 రూపాయలకు ఇస్తున్నాడు అని సంజయ్ చెప్పాడని సంజయ్ కి ఏ మాత్రం అవగాహన ఉందోదీనిని బట్టే అర్థమవుతుందని గతంలో బాలానగర్ జీడిమెట్ల తదితర ప్రాంతాలు పారిశ్రామిక వాడలుగా ఉన్నాయని హైదరాబాద్ అభివృద్ధి చెంది విస్తరణ జరిగిన నేపథ్యంలో పారిశ్రామిక వాడల్ని నగరానికి దూరంగా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని కాలుష్య నియంత్రణ మండలి కానివ్వండి ఇతరత్రానిబంధనల మేరకు ప్రభుత్వము ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పారిశ్రామిక ప్రాంతాల్ని నగరానికి దూరంగా ఏర్పాటు చేయడంలో భాగంగా పరిశ్రమల్ని తరలిస్తారని చెప్పారు సంజయ్ కి ఏ మాత్రం అవగాహన లేకుండా విమర్శలు చేయడమే పనిగా పెట్టుకున్నాడని కృష్ణారావు అన్నారు...ఎమ్మెల్యే సంజయ్ కి ఏ మాత్రం అవగాహన ఉందో ఆయన తనకు తానే చెప్పుకుంటున్నాడని అన్నారు మెట్ పల్లి ఖాదీ ప్రతిష్టానికి సంబంధించిన భూములు జగిత్యాల జిల్లా పూడూరు గ్రామంలో దేశ స్వాతంత్ర పోరాట సమయంలో ఖాదీ బోర్డు కోసం కొనుగోలు చేసిన భూములు 10 కోట్ల రూపాయల విలువ చేసే భూమిని నీ తండ్రి మాజీ ఎమ్మెల్యే కల్వకుంట విద్యాసాగర్ రావు కోటి రూపాయల పైచిలుకు కే మీ బంధువులకు అమ్మి వేశాడు అందులో ఎంత కమిషన్ తీసుకున్నారు అనేది జగమెరిగిన సత్యం దీనికి జవాబు చెప్పు సంజయ్ అని జవ్వాడి కృష్ణారావు అన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కోకాపేట ప్రాంతంలో 100 కోట్లకు ఎకరం భూమి కానీ నేడు అదే కోకాపేటలో 170 కోట్లకు ఎకరం అమ్ముడుపోయిందని 100కోట్లకంటే 70కోట్లు ఎక్కువ వచ్చాయని దీన్ని కూడా విమర్శించిన సంజయ్ కి ఏమాత్రం అవగాహనా ఉందొ ప్రజలకు అర్థం అవుతుందని కృష్ణారావు అన్నారు.. ఇది రియల్ ఎస్టేట్ వ్యాపారం హైదరాబాదులో అభివృద్ధి చెందినట్టే కదా ఈ మాత్రం పరిజ్ఞానం లేకుండా ఆయన మాట్లాడడం ఎంతవరకు

# రేపటి తరాన్ని డ్రగ్స్ మహమ్మారి నుంచి రక్షిద్దాం

**జగిత్యాల డీఎస్పీ రఘు చందర్**

**మాదక ద్రవ్యాల నిర్మూలనపై జగిత్యాల జిల్లా పోలీసుల వినూత్న కార్యక్రమం**



**జగిత్యాల :** గొల్లపల్లి మండలం మల్లన్నపేటలో ప్రతివ సంవత్సరం నిర్వహించే జాతర మంగళవారం నుండి ప్రారంభమైంది. ఈ జాతరలో జిల్లాలోని అన్ని ప్రాంతాల నుండే కాకుండా ఇతర జిల్లాల నుండి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొంటారు. సుమారు నెలరోజుల పాటు కొనసాగనున్న ఈ జాతరను దృష్టిలో ఉంచుకొని, జగిత్యాల జిల్లా పోలీసులు సమగ్ర భద్రత మరియు బందోబస్తు ఏర్పాట్లు చేపట్టారు.జాతర ప్రాంతానికి భారీగా చేరుకునే భక్తులలో మాదక ద్రవ్యాల వినియోగం, విక్రయం మరియు రవాణాపై అవగాహన పెంచడానికి, జిల్లా పోలీసులు ఒక వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందుకుగాను, జాతర ప్రాంతానికి చేరుకునే ఆటో రిక్షాలపై “మాదక ద్రవ్యాల నిర్మూలన?మనందరి బాధ్యత” అనే సందేశంతో ప్రత్యేక ప్రచార పోస్టర్లు అంటించి ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ... మాదకద్రవ్యాల రహిత జిల్లాగా జగిత్యాలను మార్చాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆలోచన మేరకు జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని డిఎస్పీ తెలిపారు.జిల్లాలో నిషేధిత మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతి పౌరుడు సహకరించాలని, ఇటువంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి, మల్యాల సీ.ఐలు రాంనర్సింహారెడ్డి, రవి, ఎస్సైలు కృష్ణసాగర్ రెడ్డి, సతీష్, సిబ్బంది పాల్గొన్నారు

# కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుంది**

**జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**



**జగిత్యాల :** తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం లో ఏర్పడ్డ ప్రజా ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటిశ్వరులను చేసే దిశగా అడుగులు వేస్తుందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల కలెక్టరేట్ సమావేశం మందిరంలో నిర్వహించిన వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమం ప్రారంభానికి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జగిత్యాల జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ మరియు సెర్ప్ ఆద్వర్యంలో జగిత్యాల నియోజకవర్గంలో 2434 స్వయం సహాయక సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన 2 కోట్ల 12 లక్షలు వడ్డీ లేని రుణాలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని చెక్కును పంపిణీ చేశారు.ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూస్వాతంత్ర్యం కు ముందు, స్వాతంత్ర్యం తర్వాత ఇందిరమ్మ కుటుంబం చేసిన త్యాగం, పాలన విధానం వెల కట్టలేనిది అని అన్నారు. దేశంలో తొలి మహిళ ప్రధానిగా, ఉక్కు మహిళగా ఇందిరమ్మ ఖ్యాతి గడించిందన్నారు. ఇందిరమ్మ పాలనలో గరిబీ హఠావో, బ్యాంకుల జాతీయీకరణ లాంటి ప్రజా ఉపయోగ విధానాలు, సంక్షేమ పథకాలను అమలు చేస్తూ దేశ అభివృద్ధికి బాటలు వేశారన్నారు. మహిళాభివృద్ధి కొరకు రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని వివరించారు. స్థానిక ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం ముందుకు వచ్చిందని, ఎన్నికల తర్వాత గ్రామాల అభివృద్ధి కి నిధుల వరద ప్రారంభం అవుతుందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వం రు. 5 లక్షలు అందిస్తుందన్నారు. లబ్ధిదారులు త్వరితగతిన ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకోవాలని, అధికారులు బిల్లులు తొందరగా వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక, సీఎంగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుండే రాష్ట్రంలో పండగ వాతావరణం ఏర్పడిందన్నారు. అప్పటి నుండి మొదలు నేడు ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ తో పండగ కళ రెట్టింపు అయ్యిందని తెలిపారు.మహిళలకు అందిస్తున్నా అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)×రాజ గౌడ్ మాట్లాడుతూరాష్ట్రంలో మహిళల అభివృద్ధి, సంక్షేమం కోసం అనేక చర్యలు తీసుకుంటుందని మహిళలకు పెట్రోల్ బంక్ ల ఏర్పాటు, ఆర్టీసీ బస్సులు, సోలార్ ప్లాంట్, స్కూల్ యూనిఫామ్ లు, మహిళా సంఘాలకు అప్పగించడం జరిగిందని తెలిపారు.వడ్డీలేని రుణాల పంపిణీ పై మహిళలందరికి అవగాహన కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ రఘువరన్, సంబంధిత అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, జిల్లా, మండల, గ్రామ సమాఖ్య సభ్యులు, సెర్ప్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రావిచెడ్ సర్పంచ్ స్థానం ఎస్సికి కేటాయించాలని నిరసన

**ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు అబ్బు రమేష్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాభా ప్రాతిపదికన దళితులకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ అంబేద్కర్ విగ్రహం ముందు నిరసనకు దిగిన దళిత సంఘం మండల అధ్యక్షుడు అబ్బు రమేష్ స్థానిక ప్రజలు కడ్తాల్ మండలం రావిచెడ్ గ్రామము లో స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు 1952 గ్రామ పంచాయితీ యాక్ట్ చట్ట ప్రకారం తమకు అమలు కాకపోవడం ,ఇప్పటి వరకు తమ గ్రామంలో దళితులకు సర్పంచ్ గా పోటీ చేయడానికి రిజర్వేషన్లు కల్పించలేదని అంబెద్కర్ విగ్రహం ముందు బైఠాయించి, అంబెద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందచేసిన దళిత సంఘాల నాయకులు. ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాభా ప్రాతిపదికన దళితులకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. పంచాయతీలో 529 కు పైగా దళిత కుటుంబాలు ఉండగా..ఏ ఒక్క వార్డు కూడా దళితులకు కేటాయించకపోవడం విచారకరమన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. దళితుల రిజర్వేషన్ల అంశం గురించి రాజకీయ పార్టీలు ఎందుకు మౌనంగా ఉన్నాయో సమాధానం చెప్పాలని నిలదీశారు. దీనిపై ఎన్నికల సంఘం పునరాలోచన చేసి, దళితులకు రిజర్వేషన్లు కల్పించి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కడ్తాలు మండల అధ్యక్షుడు అబ్బు రమేష్, ఎర్ర రమేష్, నరసింహ, రామచంద్రయ్య, ఆంజనేయులు, రాములు, రవి, మైసయ్య, రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడి

**ప్రయత్నించిన మాజీ ఎమెల్యే చందర్ బిఆర్ఎస్ నాయకులు అరెస్ట్.**

**మైసమ్మ గుళ్లను కుల్చిన వారిని కఠినంగా శిక్షించాలి.**

**పూర్వ వైభవం పేరిట ఎమ్మెల్యే చిరు వ్యాపారులను రోడ్డున పడేసాడు .**

**రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్.**




**అగ్నిధారన్యూస్ గోదావరిఖని** సింగరేణి నిర్మాణం చేస్తున్న నూతన వ్యాపార సముదాయాలు కుల్చివేత గురైన చిరువ్యాపారులకు ఉచితంగాఅందించాలని, అదే విధంగా దారి మైసమ్మ గుడులను కుల్చిన వారిపై కేసులు నమ్మెదు చేయాలని డిమాండ్ చేస్తూ మాజీ ఎమ్మెల్యే బీ.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో ఛలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని చెపట్టారు. స్దానిక కళ్యాన్ నగర్ చౌరస్త నుండి బీ.ఆర్.ఎస్ శ్రేణులతో ర్యాలి గా బయలుదేరిన మాజీ ఎమ్మెల్యే చందర్ ని బీ.ఆర్.ఎస్ పార్టీ శ్రేణులను పోలీసులు అరెస్టు చేసి జైపూర్ పోలీసు స్టేషన్ కు తరలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..గత రెండు సంవత్సరాలుగా పారిశ్రామిక ప్రాంతంలో చిరు వ్యాపారుల కుల్చివేతల పర్వం సాగుతుందన్నారు. ఎమ్మెల్యే నియంతగా వ్యవహరిస్తూ పూర్వ వైభవం పేరిట చిరువ్యాపారుల జీవితాలను రోడ్డు పై పడివేశారన్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో 46 మైసమ్మ గుడులను ఎవరు కూల్చారు... ఖచ్చితమైన ప్రకటన చేయాల్సిన బాధ్యత స్థానిక ఎమ్మెల్యే పై ఉందని మైసమ్మ గుడులను కుల్చిన వారికి కఠినంగా శిక్షించాలన్నారు. ప్రజల ఆత్మగౌరవం దెబ్బతీసేలా ప్రవర్తించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇక్కడ ప్రజ పాలన కాదు పోలీసు పాలన నడుస్తోందని శాంతియుతంగా బీ.ఆర్.ఎస్ పార్టీ చేపట్టిన ఛలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం కార్యక్రమాన్ని దౌర్జన్యంగా బీ.ఆర్.ఎస్ పార్టీ శ్రేణులను అరెస్టు చేయడం దారుణం అన్నారు.రామగుండం లో నడుస్తున్న బుల్డోజర్ పాలనకు ప్రజలు చరమగీతం పాడే రోజులు దగ్గరలో ఉన్నాయని చిరు వ్యాపారులకు అండగా మైసమ్మ గుడులను కుల్చిన వారిపై కఠిన చర్యలు తీసుకునే వరకు బీ.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో బోడ్డు రవీందర్ బాదె అంజలి చెలకలపల్లి శ్రీనివాస్ మేడి సదానందం నారాయణదాసు మారుతి నూతి తిరుపతి మేతుకు దేవరాజ్ జక్కుల తిరుపతి దొమ్మేటి వాసు బుర్రి వెంకటేష్ సట్టు శ్రీనివాస్ నీరటీ శ్రీనివాస్ ఇరుగురాళ్ల శ్రావన్ జిట్టవేన ప్రశాంత్ కుమార్ కిరన్ జీ చింటూ ఆవునూరి వెంకటేష్ ముద్దసాని సంధ్యా రెడ్డి లక్ష్మి రాజేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజెన్స్ ఆధ్వర్యంలో స్త్రీ హింసా వ్యతిరేక దినోత్సవం



జగిత్యాల : తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో “అంతర్జాతీయ స్త్రీ హింసా వ్యతిరేక దినోత్సవం ను నిర్వహించారు.. మంగళవారం ఈ సందర్భంగా సీనియర్ సిటిజెన్స్ జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశం లో సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు, న్యాయవాది హరి అశోక్ కుమార్ మాట్లాడు తూ ఆధునిక సమాజం లో మహిళలపై గృహ హింస,స్త్రీ లపై అత్యాచారాలు, లైంగిక వేధింపులు నానాటికి అధికమవుతున్నాయని వీటన్నిటిని అరికట్టే ప్రయత్నం లో 1999 డిసెంబర్ 17న ఐక్య రాజ్య సమితి ఒక తీర్మానం చేసి, ప్రతి ఏటా నవంబర్ 25 న స్త్రీల హక్కుల పరిరక్షణ, స్త్రీ హింసా వ్యతిరేక దినోత్సవం పాటించాలని తీర్మానం చేసిందన్నారు. 2030 నాటికీ మహిళలపై అన్ని రకాల హింసలను నిర్మోలించలనే లక్ష్యం ను సాధించాలని సభ్య దేశాలకు ఐక్య రాజ్య సమితి పిలుపు నిచ్చిందని పేర్కొన్నారు గృహ హింస, లైంగిక వేధింపుల నివారణ, నిషేధ పరిష్కార చట్టం తో పాటు వివిధ మహిళా చట్టాలపై సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు, న్యాయ వాది హరి అశోక్ కుమార్ అవగాహన కల్పించారు. వివిధ రంగాల్లో రాణిస్తున్న 16 మంది మహిళలను సన్మానించారు. ఈ కార్యక్రమం లో సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాతం, ఉపాధ్యక్షులు పి. సీ. హన్మంత్ రెడ్డి, పూసాల అశోక్ రావు,కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు, ఎం. డి. యాకూబ్, సీనియర్ సిటిజెన్స్ మహిళా కార్యదర్శి బొబ్బాటి కరుణ మహిళా జేఏ సి జిల్లా అధ్యక్షురాలు కస్తూరి శ్రీ మంజరి, బీసీ మహిళా జిల్లా అధ్యక్షురాలు గంగనీ జలజ, జగిత్యాల పట్టణ అధ్యక్షురాలు సింగం పద్మ, వివిధ మహిళా సంఘాల ప్రతినిధులు బక్క శెట్టి లక్ష్మి, కరుణ, రాధ తదితరులు పాల్గొన్నారు.



## సింగర్‌గా మారేందుకు నవీన్ పొలిశెట్టి ఇబ్బందులు..
## అనగనగా ఒక రాజు ఫస్ట్ సింగిల్ ఆన్ ది వే

జాతి రత్నాలు ఫేం నవీన్ పొలిశెట్టి హీరోగా నటిస్తోన్న చిత్రం అనగనగా ఒక రాజు  మారి డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ 2026 జనవరి 14న ఈ మూవీ గ్రాండ్‌గా విడుదల కానుంది. కామెడీ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ చిత్రంతో నవీన్ పొలిశెట్టి సింగర్‌గా మారబోతున్నాడని తెలిసిందే. దీనికి సంబంధించి అధికారిక అప్‌డేట్ వచ్చేసింది. నవీన్ పొలిశెట్టి పాడిన భీమవరం బల్మా పాటను నవంబర్ 27న లాంచ్ చేయనున్నట్టు షేర్ చేశారు మేకర్స్. పండగకు స్టెప్పులు వేయడానికి రెడీగా ఉండండి.. అంటూ ప్లేబ్యాక్ సింగర్ కావడానికి నవీన్ పొలిశెట్టి పడుతున్న కష్టాలను చూపిస్తూ ఫన్నీగా కట్ చేసిన వీడియోను మేకర్స్ విడుదల చేశారు. ఈ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. సితార ఎంటర్‌టైన్ మెంట్స్ నిర్మిస్తున్న ఈ మూవీలో మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో వస్తోన్న ఈ చిత్రాన్ని ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ కో ప్రొడ్యూస్ చేస్తుంది. ఈ చిత్రానికి మిక్కీ జే మేయర్ మ్యూజిక్ డైరెక్టర్. రాజుగారి పెళ్లి విందులో చమ్మక్ చంద్ర అరేయ్ ఇది రాజుగారి పెళ్లి.. గెస్టులందరికీ గోల్డ్ ప్లేట్స్ మాత్రమే పెట్టండి.. అంటూ చెప్పే డైలాగ్స్‌తో మొదలైంది ప్రీ వెడ్డింగ్ వీడియో. అతిథుల్లో ఓ వ్యక్తి ఏంటండి వీళ్లు ప్లేటు గోల్డ్.. స్వీటు గోల్డ్ అంటున్నారు.. ఇదేమైనా మలబార్ గోల్డ్ వాళ్ల పెళ్లా అని అడుగుతుంటే.. మరో వ్యక్తి ఏవండి ఇది మా రాజుగారి పెళ్లండి అని అంటున్నాడు. నవీన్ పొలిశెట్టి ముఖేశ్ అంబానీ కుమారుడు అనంత్ అంబానీ వెడ్డింగ్ క్యాసెట్ చూస్తూ.. ముఖేశ్ అంబానీకి ఫోన్ చేసి.. ముఖేశ్ మామయ్యా ఈవెంట్‌కు వచ్చిన సెలబ్రిటీల ఫోన్ నంబర్లు పెట్టు చెబుతా.. ఈ ఇయర్ అంతా అంబానీ పెళ్లి.. వచ్చే ఏడాదంతా రాజుగారి పెళ్లి అంటున్నాడు. జాతి రత్నాలు హీరో స్టైల్ ఆఫ్ హ్యూమర్ టచ్‌తో సాగుతున్న వీడియో సినిమాపై అంచనాలు అమాంతం చేస్తోంది.



## ఆంధ్ర కింగ్ తాలూకా.. వామ్మో రన్ టైమ్ చాలా ఎక్కువే..!

ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని, భాగ్యశ్రీ హీరో, హీరోయిన్లుగా నటిస్తోన్న లేటేస్ట్ మూవీ 'ఆంధ్రా కింగ్ తాలూకా' ఈ సినిమాకు మహేశ్ బాబు.పి దర్శకత్వం వహించారు. ఓ సినిమా హీరో అభిమాని జీవితం ఆధారంగా చిత్రాన్ని తెరకెక్కించారు. ఇప్పటికే రిలీజైన టీజర్, సాంగ్స్, ట్రైలర్‌కు ఆడియన్స్ నుంచి క్రేజీ రెస్పాన్స్ వచ్చింది. తాజాగా ఈ మూవీ సెన్సార్ పూర్తి చేసుకుంది. ఈ సినిమాకు యూ/ఏ సర్టిఫికేట్ జారీ చేసింది సెన్సార్ బోర్డ్. ఈ మూవీ రన్ టైమ్ రెండు గంటల 40 నిమిషాలుగా(యాడ్స్, టైటిల్స్‌తో సహా) ఉండనుంది. కాగా.. ఈ చిత్రంలో ఉపేంద్ర కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ మూవీని మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్‌లో నవీన్ యెర్నేని, వై రవిశంకర్ నిర్మించారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా నవంబర్ 27న థియేటర్లలో సందడి చేయనుంది. ఈ చిత్రంలో హీరో అభిమాని పాత్రలో రామ్ కనిపించనున్నారు.

## ప్రేక్షకులకు మనసైతే కనక వర్షమే

రాజు వెడ్స్ రాంబాయిలో ఒక పాటుంది. నీ మీద నాకు మనసాయెనే అంటూ హీరోయిన్ ని ఉద్దేశించి హీరో పాడతాడు. ఇది ఇప్పుడీ సినిమా ఫలితానికి కూడా సరిగ్గా అన్వయించుకోవచ్చు. పెద్దగా అంచనాలు లేకుండా తక్కువ హైప్ తో రిలీజైన ఈ మూవీ కేవలం మూడు రోజులకే ఏడు కోట్ల గ్రాస్ దాటేయడం ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యపరుస్తోంది. మొదటిరోజు కన్నా శని ఆదివారాల కలెక్షన్లు ఎక్కువగా ఉండటం ఊహించని పరిణామం. తొమ్మిదికి పైగా సినిమాలతో పోటీ ఉన్నప్పటికీ రాంబాయి రాజుల ప్రేమకథ ఇంతగా ఆడియన్స్ కి కనెక్ట్ కావడం చూస్తే ప్రేక్షకులకు మనసైతే కనకవర్షం ఖాయమే అని అర్థం చేసుకోవచ్చు.





## ఆస్కార్ బరిలో మన సినిమా.. ఇదీ రికార్డే

ఆస్కార్ అవార్డ్ అనేది ప్రతి ఇండస్ట్రీ కల. భారతీయ సినిమాలకు, మరీ ముఖ్యంగా దక్షిణాది చిత్రాలకు చాన్నాళ్ల పాటు ఇది అందని ద్రాక్షలానే మిగిలింది. కానీ 'ఆర్‌ఆర్‌ఆర్'లోని నాటు నాటు పాటకు పురస్కారం దక్కడంతో యావత్ భారతదేశం సంతోషంతో ఉప్పొంగింది. ఇప్పుడు మరో హిట్ మూవీ.. ఆస్కార్ బరిలో నిలిచింది. అదే ఈ ఏడాది వందల కోట్లు సాధించి ప్రేక్షకుల్ని ఆకట్టుకున్న 'మహావతార్ నరసింహ'. సలార్, కేజీఎఫ్ తదితర మూవీస్ తీసిన హొంబలే ఫిల్మ్స్ నుంచి ఈ ఏడాది వచ్చిందీ యానిమేషన్ సినిమా. జూలై 25న ఏ మాత్రం అంచనాల్లేకుండా థియేటర్ల రిలీజ్ చేశారు. తొలివారం పాజిటివ్, మౌత్ టాక్ రావడంతో ఓ మాదిరి కలెక్షన్ వచ్చాయి. రెండో వారం నుంచి ఇక తగ్గేదే లే అనేలా దూసుకుపోయింది. రూ.30-40 కోట్ల బడ్జెట్‌తో తీస్తే ఓవరాల్‌గా రూ.300 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. పాన్ ఇండియా లెవల్లో సరికొత్త రికార్డులు సృష్టించింది.

ఇకపోతే ఇప్పుడీ సినిమా ఆస్కార్ బరిలోనూ నిలిచింది. 2026 ఆస్కార్ పోటీలో ఉత్తమ యానిమేటెడ్ ఫీచర్ ఫిల్మ్ కేటగిరీలో పలు దేశాల నుంచి వచ్చిన 35 సినిమాల్లో 'మహావతార్ నరసింహ' కూడా ఒకటిగా నిలిచింది. మన దేశం నుంచి ఆస్కార్ బరిలో నిలిచిన తొలి యానిమేటెడ్ చిత్రం ఇదే కావడం విశేషం. ఒకవేళ ఆస్కార్? గెలుచుకుంటే మాత్రం అది మరొక అద్భుతం అవుతుందడంలో ఎలాంటి సందేహం లేదు. మహావతార్ నరసింహ సినిమా విషయానికొస్తే.. శ్రీ మహావిష్ణువు, నరసింహావతారం ఆధారంగా రూపొందిన చిత్రమిది. మీరు సృష్టించిన ఏ జీవి వల్ల, ఎలాంటి కాలంలోనూ ఏ అస్త్ర శస్త్రాల నుంచి తన ప్రాణాలకి ముప్పు కలగకూడదని బ్రహ్మ దేవుడి నుంచి రాక్షసరాజు హిరణ్యకశిపుడు వరం పొందుతాడు. ఆ తర్వాత ముల్లోకాలకు తానే అధిపతినని, తానే భగవంతుడినని ప్రకటించుకుంటాడు. భూలోకంలో ధర్మాన్ని కాలరాస్తాడు. తన సోదరుడి మరణానికి కారణమైన మహావిష్ణువుపై మరింత కోపంతో రగిలిపోతుంటాడు. కానీ తన కుమారుడు ప్రహ్లాదుడు... శ్రీవిష్ణువుకి మహా భక్తుడిగా మారతాడు. ఇది సహించలేని హిరణ్యకశిపుడు.. ప్రహ్లాదుడిని చంపేందుకు ఎలాంటి ప్రయత్నాలు చేశాడు? తనకెంతో ప్రీతిపాత్రమైన భక్తుడు ప్రహ్లాదుడిని మహావిష్ణువు ఎలా కాపాడుకున్నాడు? ఎలాంటి పరిస్థితుల్లో నరసింహావతారం ఎత్తాల్సి వచ్చింది? హిరణ్యకశిపుడి సంహారం ఎలా జరిగింది? అనేదే సినిమా స్టోరీ.



## భాగ్యశ్రీతో డేటింగ్ రూమర్స్.. స్పందించిన రామ్ పోతినేని!

హీరో రామ్ పోతినేని నటి భాగ్యశ్రీ బోర్సే  ప్రేమలో ఉన్నారనే వార్త గత కొన్నాళ్లుగా సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. 'ఆంధ్రకింగ్ తాలూకా' మూవీ షూటింగ్ సమయంలో వీరిద్దరి మధ్య సాన్నిహిత్యం పెరిగిందని..అది కాస్త స్నేహబంధం దాటి ప్రేమగా మారిందనే ప్రచారం జోరుగా సాగింది. తాజాగా ఈ పుకార్లపై హీరో రామ్ పోతినేని స్పందించారు. ఆంధ్రాకింగ్ తాలుకా మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో రామ్ మాట్లాడుతూ.. భాగ్యశ్రీతో డేటింగ్ అనేది కేవలం రూమర్ మాత్రమే అని స్పష్టం చేశారు.  'ఆంధ్రకింగ్ తాలుకా' సినిమా కోసం నేను ఒక ప్రేమ గీతం రాశాను. అప్పటి నుంచి ఈ రూమర్స్ మొదలయ్యాయి. భాగ్యశ్రీ పై మనసులో ప్రేమ లేనిదే ఇంత గొప్ప పాట ఎలా రాయగలడు? అని అంతా అనుకున్నారు. వాస్తవం ఏంటంటే.. ఈ సినిమాలో హీరోయిన్‌ని ఎంపిక చేయకముందే నేను ఆ పాట రాశాను. సినిమాలో హీరో, హీరోయిన్ల పాత్రలను ఊహించుకొని ఆ లిరిక్స్ రాస్తే..అంతా మరోలా అనుకున్నారు' అని రామ్ చెప్పుకొచ్చారు. ఇక ఇదే విషయంపై మరో ఇంటర్వ్యూలో భాగ్యశ్రీ కూడా స్పందించారు. రామ్ తనకు మంచి స్నేహితుడు మాత్రమే నని.. ఒక నటుడిగా ఆయన అంటే తనకు  ఎంతో గౌరవం అని చెప్పింది. ఆయన డెడికేషన్ చూసి ఎంతో నేర్చుకున్నానని..అంతకు మించి తమ మధ్య ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేసింది. ఆంధ్రకింగ్ తాలుకా సినిమా విషయానికొస్తే..పి. మహేశ్‌బాబు దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో రామ్‌కి జోడీగా భాగ్యశ్రీ నటించింది. ఇందులో రామ్ ఒక స్టార్ హీరోకి అభిమానిగా నటించబోతున్నారు. కన్నడ నటుడు ఉపేంద్ర కీలక పాత్ర పోషించిన ఈ మూవీ నవంబర్ 27న ప్రేక్షకుల ముందుకు రానుంది.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed  at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli  Pin co.505172  State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com